విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704430

సంపుటి 24 సంచిక 47 | విజయవాడ 24-5-74 శుక్రవారం | 4 పేజీలు 18 పైసలు

భారత్‌కు జపాన్ వే లక్షా 50 వేల టన్నుల యూరియా

టోకియో మే 23

భారతదేశానికి లక్షా 50 వేల టన్నుల యూరియా సరఫరాకు సంబంధించి ఒక ఒప్పందంపై జపాన్ నేడు సంతకం చేసింది. యూరియాను జులై డిసెంబరు మధ్య కాలంలో జపాన్ సరఫరా చేస్తుంది.

రైల్వే కార్మిక సమ్మె పరిష్కారానికి నాలుగు అంశాల పథకం ప్రతిపాదన

రాజకీయ వ్యవహార సంఘం సభ్యులకు రాసిన బహిరంగ లేఖలో ఏ.ఐ.టి.యు.సి. ప్రధానకార్యదర్శి శ్రీ యస్.ఎ. డాంగే సూచన

న్యూఢిల్లీ, మే 22

రైల్వే సమ్మె పరిష్కారానికి ఎ. ఐ. టి. యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఎ. డాంగే నేడు నిర్దిష్ట ప్రతిపాదనను సూచించారు.

మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులకు వ్రాసిన బహిరంగ లేఖలో శ్రీ డాంగే నాలుగు అంశాల సూత్రాన్ని ప్రతిపాదించారు.

శ్రీ డాంగే లేఖ పూర్తి పాఠం ఈ క్రింది విధంగా వుంది:

రైల్వే సమ్మెలో ప్రతిష్టంభన తొలగించడానికి ఎ. ఐ. టి. యు. సి., రైల్వే కార్మిక పోరాట జాతీయ సమన్వయ కమిటీ నాయకులు చాలా న్యాయమైన ప్రతిపాదనలు చేశారు. కాని ప్రధాని, ఆమె మంత్రివర్గం నుండి తగిన సమాధానమేదీ రాలేదు. చాలా విచారకరం.

దేశంలో వేతన స్వరూపం క్రమబద్ధంగా లేదని, ప్రధాన మంత్రి స్వయంగా పార్లమెంటు ముందూ, ప్రజలముందూ ఒప్పుకుంటున్నారు. అలాంటప్పుడు ఆమె తన ప్రకటనలోని లాజిక్‌నుంచే పక్కకు తప్పుకుంటోంది. ఎందుకనీ ప్రభుత్వరంగంలోని పరిశ్రమలతో సహా దేశంలోని వేతనస్వరూపంలో సర్వత్రా గుర్తింపబడిన క్రమబద్ధమైన పద్ధతులు పెట్టడానికి పారిశ్రామిక వేతన సంఘం కావాలని సూచిస్తున్నాం. రైల్వే కార్మికుల విషయం డిమాండ్‌ను ఆ లాంటి కమిషన్‌కు పంపాలంటున్నాం. దీన్ని ఆమె ఒప్పుకోరు ఎందుకని?

బొగ్గు, ఉక్కు, మూసి, సిమెంటు, భారీ ఇంజనీరింగ్ - ఇంకా ఇలాంటి అనేక కీలక రంగాల్లో న్యాయమైన ఆర్థిక, పారిశ్రామిక వేతనాలను సమ్మెలు సంప్రదింపుల ద్వారా పొందిన దంలో ఎ ఐ టి. యు సి., ఐ. యస్. టి. యు. సి., ఐ. ఎన్. టి. యు. సి. తో సహా ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో ఉన్న మేము జయప్రదమయ్యాం. ఈ సంగతి ప్రధానికి సర్వజ్ఞులైన ఆమె సహచరులతో సహా చాలా మందికి తెలుసు. ఈ క్రమంలో మీ మంత్రులతో చాలాసార్లు, ప్రైవేటు సెట్ల, వారి మేనేజిమెంట్లు, సాంకేతిక నిపుణులు కూడా సాయం అందించారు. వేతనాలు పెంచడం ఒక్కటే సమస్య కాకుండా, దేశవ్యాప్తంగా వున్న పరిశ్రమకూ వర్క్‌షాప్‌కూ మధ్య క్రమబద్ధమైన సంబంధం ఉండాల్సినపుడూ, ఈ స్వరూపాన్ని మెరుగుపరచడంలో ఉద్యోగుల సంయుక్త సంఘాలూ, ట్రేడ్ యూనియన్లూ వత్తిడిగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు కూడా అలా జరుగుతోంది.

టాటా మెమొరాండం

ఈ విషయం ప్రధానికి తెలుసునో లేదో మేము తెలుసుకోవచ్చా. ఆమెకు ఈ విషయం తెలిస్తే తన ప్రభుత్వానికి చెందిన రైల్వేలకు, ఇతర పారిశ్రామిక, వాణిజ్య విభాగాలకు ఈ సౌకర్యం కలిగించడానికి ఎందుకు నిరాకరిస్తున్నది? తాము పరిపాలించే ఈ దేశంలో ఏమి జరుగుతున్నదో ఆమెకుగానీ, ఆమె ప్రభుత్వానికిగానీ తెలియదన్నది స్పష్టమైన సమాధానం.

అయితే, ఆమె ప్రభుత్వం అజ్ఞానంతో వున్నారని చెప్పడం కష్టమే అవుతుంది. ఇతర నిర్ణయాలు, నిర్ధారణలు చూస్తే అర్థం అవుతుంది.

దేశ పెట్టుబడిదారీ అభివృద్ధి క్షీణగతిని కొనసాగించడానికి వీలుగా శ్రామికవర్గ కోర్కెలపట్ల కటువుగా వ్యవహరించాలని టాటా మెమొరాండంలో తెలియచేసినట్లుగా ఏదో గుత్త పెట్టుబడిదారుల డిమాండ్లను ప్రభుత్వం అనుసరిస్తున్నది.

యూనియన్లు ఏర్పాటు చేసుకొన్నందుకు, సంఘాల ఏర్పాటును నిషేధించే చట్టాలను ఉల్లంఘించినందుకు అనేకమంది బ్రిటిష్ కార్మికులను శిక్షించిన విలియమ్ పిట్ ప్రభుత్వాన్ని గుర్తు తేవడం మంచిదని అనుకుంటున్నాను.

ఆయన కాలంలో ట్రేడ్‌యూనియన్లు రాజద్రోహంతో సమానం. కార్మికులను పురికొల్పే చందా చేర్చిన పిట్ విచారం మయ్యాడని చరిత్ర తెలుపుతోంది. బ్రిటన్‌లో బొగ్గుగని కార్మికుల సమ్మె మొన్న పిట్ వారసులను ఓడించి, హీత్‌ను పదవీ భ్రష్టుణ్ని చేసింది. ఎన్నికల్లో విజయం సాధించింది. కోర్కెలను సాధించింది.

రైల్వే సమ్మె, పారిశ్రామిక సంబంధాల ప్రజాతంత్ర హక్కులు. సక్రమమైన వేతన స్వరూపం సంబంధంలో జాతీయ సమస్య తయారైంది. రైల్వే కార్మికుల ప్రభుత్వం రాజీధోరణి చేయాలని డిమాండ్ చేయడం లేదు. అలాగే ట్రేడ్ యూనియన్లు మామూలుగా సహజంగా చేసేదానిని మించి గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదు.

కార్మిక కుటుంబాలను సైతం కని విని ఎరుగని రీతిలో పోలీసు హింసాకాండకు అనుమతించడం, వేలాది మందిని అరెస్టు చేయడం, చర్చల సంప్రదింపులను సైతం నిరాకరించడం. ఈ అన్నిటి ఫలితంగా ఈ సమస్యలు ప్రజాతంత్ర విధానానికీ, ప్రాథమిక హక్కులకు సంబంధించిన జాతీయ రాజకీయ సమస్యగా స్థాయికి చేరుకున్నాయి.

క్షీణగతిలో అభివృద్ధి చెందుతున్న దేశంలో హేతుబద్ధమైన వేతనాల విధానం పొందించవలసిన జాతీయ పారిశ్రామిక సంబంధాల స్థాయికి చేరుకున్నాయి. ప్యూడల్ భూస్వామ్య అర్థబానిస యుగం నుండి క్షీణగతిని పెట్టుబడిదారీ పారిశ్రామిక సంబంధాల యుగంలోకి అడుగిడుతూ ఇట్టి పెట్టుబడిదారీ అభివృద్ధికి సహజ సిద్ధమైన సంక్షోభం సంభవించిన పరిస్థితుల్లో ఈ పరిణామాలు జరుగుతున్నాయి.

ఇట్టి పరిణామాలను తొలుదొల్త గ్రహించినది, ఇందుకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించినదీ కార్మికవర్గమూ, దానికి సంబంధించిన ట్రేడ్‌యూనియనులునూ, ప్రధాన మంత్రి కాని, ఆమె మంత్రివర్గం కాని ఈ పరిణామాలను గుర్తించి అవగాహన చేసుకున్నట్టు కనపడదు. రైల్వే సమ్మెను, మిగిలిన ఇతర అన్ని సమ్మెలను ఈ నూతన దృక్పథంలో చూడాలని ఇప్పుడు మేము కోరుతున్నాం. నివారించవలసిన ఘటనలతో కూడిన సంఘటనలను దేశం ఎదుర్కొనకుండా చూడవలెనని కోరుతున్నాం.

అరెస్టు చేయబడిన లేదా శిక్షింపబడిన వారందరినీ విడుదల చేయవలసిందిగా మరో సారి కోరుతున్నాం. బర్తరఫ్ చేయబడిన వారితో సహా అందరిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాం. జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు మొత్తంగా సమావేశం కావడానికి అనుమతించాలనీ, వేతనాల సమస్యను, పారిశ్రామిక వేతనాల నిర్ణయ కమిషన్‌కు అప్పగించాలనీ, బోనస్ సమస్యను బోనస్ రివ్యూ కమిటీకి అప్పగించాలనీ, ఇదివరకే ఒక అంగీకారానికి వచ్చిన అదు సమస్యలను సరియైన విధంగా పరిష్కరించి వాటిని కూడా చేర్చి ఒక కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకోవాలనీ మేము కోరుతున్నాం. ప్రధాన మంత్రి ఇటీవల తానుగా 20 లక్షల మంది కార్మికులను పనిలోకి ఆహ్వానించాలనీ, అనేక చేదు అనుభవాలతో కూడిన గతాన్ని విస్మరించి ఒక ఉజ్వల భవిష్యత్తుకు దారి తీయాలనీ, అందుకు ఒక నూతన పథాన్ని నిర్మించాలనీ తుది పలుకులుగా మేము కోరుతున్నాం.

ఇటువంటి పరిణామాలు జరగాలని తన యావచ్ఛక్తిని అందుకు వినియోగించాలనీ, అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అభిలషిస్తుంది.

"రోజు రోజుకూ పెరిగిపోతూంది"
"ఏమిటీ టెంపరేచరా?"
"కాదండీ, బియ్యం ధర."

గనుల అభివృద్ధిపై ప్రభుత్వ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, మే 23

ప్రభుత్వరంగంలోని కొన్ని బొగ్గు గనుల అభివృద్ధి కార్యక్రమాన్ని టిస్కోకు అప్పగించే ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించినట్లు ఒక వార్తా సంస్థ పెట్టుకుంది. ఆ వార్తలో ఎలాంటి వాస్తవంలేదని ఉక్కుశాఖ ప్రతినిధి నేడు తెలియచేశారు.

టిస్కో విస్తరణ పథకంలో భాగంగానే, ఆ సంస్థ ఆజమాయిషీ క్రిందనున్న బొగ్గు గనులను విస్తరించే విషయాన్ని ఒక ఫ్రెంచ్ సంస్థ పరిశీలించిందని అన్నారు.

టిస్కోకు చెందిన కొన్ని గనులు, వాటి ప్రక్కనే ప్రభుత్వరంగంలోని బొగ్గు గనులను కలిపి అభివృద్ధిపరచాలన్న అభిప్రాయం ఈ సందర్భంగా వ్యక్తమైందని అన్నారు. అయితే ఈ విషయం ఇంకా పరిశీలనలో వుందని, అయితే మంత్రివర్గానికి నివేదించకుండా ఎలాంటి నిర్ణయం చేయబడదన్నారు.

మొజాంబిక్‌లో మరో హత్యాకాండ

దారెస్‌బర్గ్, మే 23

మొజాంబిక్‌లో జరిగిన మరో మూకుమ్మడి హత్యాకాండను పోర్చుగల్ సైనికుడే స్వయంగా ధృవీకరించాడు.

పోర్చుగల్ భద్రతాదళాల పోలీసులు ఒక గ్రామ ప్రజలను వందలాదిగా లారీలలో ఒకచోటికి తరలించి, అందరినీ ఆటోమాటిక్ రైఫిళ్లతో కాల్చి చంపి, పెద్ద గోతిలో శవాలను తోసి మట్టికప్పి, బుల్‌డోజర్లతో చదును చేసేసిన దారుణ ఘటనను అతడు వివరించాడు.

అంతకు ముందు చర్చ్ మతాధికారులు ఈ ఘటనను వెలుగులోకి తెచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలలో ఇన్‌హామింగా ప్రాంతంలో జరిగింది. లిస్బన్ ప్రభుత్వానికి హత్యాకాండ వివరాలను తెలిపానని అతడు చెప్పాడు.

శాంతి మండలంగా హిందూ మహాసముద్రం

సోవియట్ - బంగ్లాదేశ్‌ల సంయుక్త ప్రకటన

మాస్కో, మే 23

హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా రూపొందించే విషయంలో ఆయా దేశాలతో కలిసిపని చేయడానికి సోవియట్, బంగ్లాదేశ్‌లు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమాల్ హుస్సేన్ పర్యటన ముగింపు సందర్భంగా రెండు దేశాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదలచేస్తూ పై విషయం తెలియచేశాయి.

ఈ విషయంలో బంగ్లాదేశ్ తీసుకొన్న చొరవపట్ల సోవియట్ యూనియన్ సంతృప్తిని వ్యక్తం చేసింది.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించడంపట్ల సంతృప్తిని వ్యక్తం చేసింది.

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, కమాల్ హుస్సేన్‌ల స్నేహపూరిత, పరస్పర అవగాహనతో విలసిల్లిన వాతావరణంలో చర్చలు జరిపారని సంయుక్త ప్రకటనలో తెలియజేయబడింది.

ఫలప్రదమైన చర్చలు

సోవియట్ నాయకులతో ఫలప్రదమైన చర్చలు జరిపానని కమాల్‌హుస్సేన్ నేడు ప్రకటించారు. ఈ విషయాన్ని టాస్ ప్రకటించింది.

ఈ చర్చల అనంతరం సోవియట్‌తో మా దేశ సంబంధాలు బలపడగలవని విశ్వసిస్తున్నానని హుస్సేన్ అన్నారు.



రైల్వే సమ్మె విషయంలో పోలీసులు ఎట్టి దమనకాండకు పాల్పడలేదని విజయవాడ పత్రికా గోష్టిలో ఐ. జి. పి. ప్రకటించారు.

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం చర్చలు

రైల్వే సిబ్బంది సమ్మె పై

న్యూఢిల్లీ, మే 23

రైల్వే సిబ్బంది సమ్మె పట్ల ప్రభుత్వ వైఖరిలో స్వల్పంగా మార్పువచ్చినట్లు తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం నేడిక్కడ సమావేశమై సమ్మె పరిస్థితిని సమీక్షించింది. సమస్య పరిష్కారానికి ట్రేడ్‌యూనియన్ నాయకులు చేసిన ప్రతిపాదనలను పరిశీలించింది.

రైల్వేమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా సమ్మె పరిస్థితిని, రైళ్ల రాకపోకలపై తాజా పరిస్థితిని వివరించారు.

పరిష్కారానికి ప్రతిపక్ష నాయకులు చేసిన ప్రయత్నాలను ఉపసంఘం పరిశీలించింది. రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులకు భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే రాసిన బహిరంగ లేఖను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

సమ్మె పరిష్కారానికి లేఖలో తెలిపిన పథకాన్ని ఉపసంఘం ఆమోదించలేదు.

శ్రీ డాంగే లేఖ అధికారయుతంగా అందలేదు గనుక ఆ లేఖను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరంలేదని ఉపసంఘంలోని అనేకమంది సభ్యులు అభిప్రాయపడ్డారు.

అని నిర్ణయించాయి.

రాష్ట్రపతిని కలుసుకునేందుకు రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు రాష్ట్రపతిభవన్‌కు ప్రదర్శనగా వెళ్ళే విషయం పరిశీలనలో వుందని ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధి తెలిపారు.

బొంబాయిలో అరెస్టులు

బొంబాయి మే 23

దేశ రక్షణ నిబంధనల క్రింద బొంబాయిలో గత రాత్రి, నేటి వుదయం 12 మంది రైల్వే సిబ్బందిని, సోషలిస్టు పార్టీ నాయకులు, కార్పొరేషన్ సభ్యులు శ్రీ యస్. డి. పర్వని అరెస్టు చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు.

డిటెయిన్ చేయబడిన వారిలో 104మంది పనులకు హాజరౌతామని తెలియజేశారని, పోలీసులు వారిని పనులకు పంపివేశారని అన్నారు.

ఉత్తర రైల్వేలో

న్యూఢిల్లీ, మే 23

ఉత్తర రైల్వేలో ప్యాసింజర్, గూడ్సు, ఎక్స్‌ప్రెస్, మెయిల్ సర్వీసులు సంతృప్తికరంగా వున్నాయని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశాడు.

వరుసగా మూడవ రోజున నేడు నూరు శాతం రైళ్లను నడుపగలిగామని చెప్పుకున్నాడు.

ఢిల్లీకివచ్చే రైళ్ళన్నీ చాలా ఆలస్యంగా వస్తున్నాయని, మొగల్‌సరాయ్‌నుండి 37 గూడ్సు రైళ్ళను పంపామని చెప్పారు.

రైల్వే సమ్మెపై రాష్ట్రపతికి మెమొరాండం

ట్రేడ్ యూనియన్ల నిర్ణయం

మద్రాసు, మే 23

రైల్వే సిబ్బంది సమ్మె పరిష్కారానికి జోక్యం చేసుకోవలసిందిగా కోరుతూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మే 24న యిక్కడికి వచ్చినపుడు మెమొరాండాన్ని అందజేయాలని ఐ. యన్. టి. యు. సి. యూనియన్లు మినహా తక్కిన యూనియన్లన్నీ నేడు నిర్ణయించాయి.

మే 27 వ తేదీ నాటికి సమ్మె పరిష్కారం కాకపోయినట్లయితే, ఆ రోజున రైల్వే ప్రధాన కార్యాలయం, డివిజనల్ ప్రధాన కార్యాలయాల ముందు ప్రదర్శనలు జరపా

అధికారుల తప్పుడు ప్రచారం

రైల్వే పనివారి జాతీయ సమన్వయ కమిటీ ఖండన

బొంబాయి, మే 23

దక్షిణ రైల్వే, పశ్చిమ రైల్వేలకు చెందిన వాడి, కార్ఖానాల గూడ్స్ డిపోలలో పని మామూలుగా జరిగిపోతున్నదని రైల్వే అధికారులు చేసిన ప్రకటనను రైల్వే పనివారి జాతీయ సమన్వయకమిటీ బొంబాయి శాఖ నేడు ఖండించింది.

మన్మాడ్, ఎరోల్, భుసావాలలోగల కార్ షెడ్‌లలో అధికారులు చెప్పుకుంటున్నట్లు పని జరగటంలేదని ప్రకటనలో తెలిపింది.

ఉక్కు ఫ్యాక్టరీలపై ప్రభావం

రైల్వే సమ్మెవల్ల ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తులు పడిపోయాయని, ఎ. ఐ. టి. యు. సి. నాయకులు శ్రీయుతులు మనోరంజన్‌రాయ్, బిరేన్‌ఘోష్‌లు నేటి రాత్రి కలకత్తాలో అన్నారు.

దుర్గాపూర్ ఫ్యాక్టరీలోని కోక్-ఓవెన్ ప్లాంట్ పర్సన్‌లు బొగ్గు కొరతవల్ల మూత పడ్డాయని వారు తెలిపారు.

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ ఉష్ణోగ్రత బొగ్గుకొరతవల్ల వుండవలసిన స్థాయికన్నా పడిపోయిందని వారు చెప్పారు.

శ్రీ మధులిమాయే అయాచిత సలహాలు అనవసరం

కేరళ మంత్రివర్గాన్ని దించాలన్న సూచనపై శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రకటన

న్యూఢిల్లీ, మే 23

కేరళ మంత్రివర్గాన్ని దించాలని, బీహారు శాసనసభ నుంచి కమ్యూనిస్టుపార్టీకి చెందిన శాసనసభ్యులు రాజీనామాకు పార్టీ ఆదేశించాలని శ్రీ మధులిమాయే యిచ్చిన అయాచిత సలహాలు అవసరంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆయన ప్రకటనలో ఇలా ఉంది.

"రైల్వే సమ్మెలో కమ్యూనిస్టుపార్టీ నిర్వర్తించిన పాత్రకు మధులిమాయే ప్రశంసలకు మన కృతజ్ఞతలు తెలుపవలసి ఉంది. మేము కేరళ మంత్రివర్గాన్ని దించివేయాలని, బీహారు శాసనసభ నుంచి రాజీనామా చేయాలని మా శాసన సభ్యులను ఆదేశించాలని పత్రికలద్వారా అయాచిత సలహా యిచ్చినందుకు కూడా మధులిమాయేను అభినందించవలసి ఉంది."

"వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యతను పటిష్టం చేయాల్సిన తరుణంలో, అన్నింటికన్నా మించి రైల్వే కార్మికుల వీరోచిత పోరాటం జరుగుతున్న సమయంలో మధులిమాయే పత్రికల ద్వారా కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా దాడి, విచ్ఛిన్నకర విధానానికి పూనుకున్నారు. గత 5 యేండ్లుగా శ్రీ అచ్యుతమీనన్ నాయకత్వాన ఉన్న కేరళ మంత్రివర్గాన్ని దించడానికి అతని పార్టీ, మార్క్సిస్టు పార్టీవారు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని అతనికి గుర్తు చేయవలసి ఉంది. ప్రకటిత ప్రజాతంత్ర కార్యక్రమాన్ని అమలు జరపడంద్వారా, ఎలాంటి అవినీతి లేకుండా ఈ మంత్రివర్గం భారతదేశ చరిత్రను నిలబెట్టింది. అలాంటి మంత్రివర్గాన్ని దింపడానికి మధులిమాయేగాని, మార్క్సిస్టు పార్టీవారుగాని భారత కమ్యూనిస్టుపార్టీ అంగీకరించబోదు. ఐక్యసంఘటనను పటిష్టం చేయడానికి కమ్యూనిస్టు పార్టీ చేయగలిగినదంతా చేస్తుంది. కేరళ మంత్రివర్గాన్ని పటిష్టం చేయడం కేరళ ప్రజలకు మాత్రమే గాక యావద్దేశ ప్రజాస్వామ్య, అభ్యుదయ శక్తుల బాధ్యత."

"మితవాద శక్తులను ఓడించి, భారత దేశాన్ని వామపక్షంవైపు మొగ్గించడం, తగినంతగాలేని వామపక్ష ఐక్యత ముఖ్యమని ఇటీవల వామపక్షపార్టీల సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ తన వైఖరిని స్పష్టం చేయడం, పునరుద్ఘాటించడం జరిగింది. కాంగ్రెసువాదుల్లోని అభ్యుదయకరవర్గాలతో సహా అన్ని వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలు, శక్తుల విశాల ఐక్యతను నిర్మించడం అత్యవసరం."

"ఈసారి తిరిగి భిన్నంగా శ్రీ మధులిమాయే కాంగ్రెసుకు వ్యతిరేకంగా మితవాద పార్టీలతో కుమ్మక్కు అయ్యే వినాశకర, ప్రమాదకర విధానాన్ని తిరిగి ముందుకు తీసుకవచ్చాడు. "జాతీయ ప్రభుత్వాన్ని" ఏర్పాటు చేయడానికి వామపక్షాలతో జేరవలసిందిగా మితవాద పార్టీలకు మధులిమాయే యింతకు ముందు రాసిన లేఖనే మరొక ముఖంగా మార్చి "వామపక్ష దృక్పథం గలిగిన ప్రత్యామ్నాయం" అని సునవెబుతున్నాడు. అమెరికా సామ్రాజ్యవాదానికి, మితవాద అభివృద్ధి నిరోధకులకు అవకాశం కల్పించే ఈ విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకిస్తుంది. ఇతర వామపక్షపార్టీ అనుబంధ కమ్యూనిస్టు పార్టీ తన విధానాన్ని వదలుకోబోదని లిమాయే తెలుసుకోవాలి. ఇతడు లెవ్వరూ మమ్మల్ని బెదిరించడం, అదిలించడం ద్వారా పరీక్షలో నెగ్గి జయప్రదంగా సాగుతున్న విధానాన్ని అంటే కాంగ్రెసులోనివారితోసహా వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలు, శక్తుల ఐక్యతను నిర్మించే విధానాన్ని మార్చబోమని మేము స్పష్టం చేస్తున్నాం."

భారత్ - ఫిన్లండ్ సంయుక్త సంఘం

న్యూఢిల్లీ, మే 23

రెండు దేశాల సంబంధాలను పటిష్టం చేసేందుకు సంయుక్త సంఘం ఏర్పరచాలని భారత్, ఫిన్లాండ్‌లు నిర్ణయించాయి.

వాణిజ్యమంత్రి శ్రీ డి.పి. చటోపాధ్యాయ ఫిన్లండ్ విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ జెర్కో లైనేతో చర్చలు జరిపారు. చటోపాధ్యాయ ఐదురోజుల పర్యటన ముగింపు సందర్భంగా నేడు ఢిల్లీ, హెల్సింకీలలో సంయుక్త ప్రకటన వెలువడింది.

అసెంబ్లీ రద్దయినప్పటికీ రాష్ట్రపతి ఎన్నిక జరపవచ్చు

ఎన్నికల ప్రధానాధికారి

న్యూఢిల్లీ, మే 23

రాష్ట్ర శాసనసభ లేదా రాష్ట్రాల శాసనసభలు రద్దయి వున్నప్పటికీ రాష్ట్రపతి పదవికి ఎన్నికలను నిర్వహించ వచ్చునన్న భారత అటార్నీ జనరల్ అభిప్రాయాన్ని ఎన్నికల ప్రధాన అధికారి పూర్తిగా బలపరిచారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 62 లోని 1,2, నిబంధనల మేరకు రాష్ట్ర శాసనసభ లేదా శాసనసభల రద్దు రాష్ట్రపతి పదవి విరమణకు ముందే ఆ పదవికి ఎన్నికలు జరపటానికి అవరోధం కాదన్న అటార్నీ జనరల్ అభిప్రాయాన్ని కూడా ఆయన బలపరచారు.

రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన సుప్రీంకోర్టులో ప్రాథమికంగా తన వాదనను తెలియజేస్తూ పై విధంగా బలపరిచారు.

రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి, రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు నివేదించిన అంశాలపై అటార్నీజనరల్ వెల్లడించిన అభిప్రాయాలనే ఎన్నికల ప్రధాన అధికారి బలపరచారు.

బంగ్లాదేశ్‌లో భుట్టో పర్యటన

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

కరాచీ మే 23

సోవియట్ పర్యటన అనంతరం బంగ్లాదేశ్‌లో పాక్ ప్రధాని భుట్టో పర్యటిస్తారని నేడిక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

పర్యటన తేదీలను యింకా నిర్ణయించ లేదు.

తిరిగి సాన్యా

బాంగ్‌కాక్, మే 23

థాయ్‌లాండ్ ప్రధానిగా తిరిగి సాన్యా ధామసాక్‌ను నేషనల్ అసెంబ్లీ నేడు నియమించింది.

పదవిని స్వీకరించవలసిందిగా ఆయనను కోరింది. పదవి స్వీకారానికి ఆయన ఇప్పుడు కూడా నిరాకరించాడు. ప్రస్తుతం ఏం చేస్తారో తెలియరాలేదు.

పోర్చుగల్ కమ్యూనిస్టు మంత్రుల పట్ల నాటో బెదురు

లిస్బన్, మే 23

పోర్చుగల్ నూతన ప్రభుత్వంలోని కమ్యూనిస్టు సభ్యుల ద్వారా నాటో కూటమి రహస్యాలు సోషలిస్టు దేశాలకు తెలియకుండా నాటో చర్యలు తీసుకున్నదని విశ్వసనీయ వర్గాలు ఇక్కడ వెల్లడించాయి.

నాటో సభ్యదేశాల ప్రభుత్వాల్లో కమ్యూనిస్టులు ఉండకూడదన్న భద్రతా ఒప్పందం లేనప్పటికీ, నాటో తిరిగి నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నారని నాటోవర్గాల కథనం. ఈ కూటమి సభ్య దేశమైన ఐస్‌లాండ్ మంత్రివర్గంలో కూడా కమ్యూనిస్టు ప్రతినిధి వున్నారు.

సోవియట్ సైన్యం ఎంత పెద్దదైనప్పటికీ అది దూకుడు స్వభావమున్నదని, ప్రమాదకరమైనదని ప్రజలు అనుకోవటంలేదనీ ఈ పరిస్థితి తమకు ప్రమాదంగా పరిణమిస్తోందని ఆ వర్గాలు చెప్పాయి.

భారత్ శాంతికాంక్ష భుట్టోకు బాగా తెలుసు

లండన్, మే 23

"పాకిస్తాన్‌తో శాంతిగా జీవిద్దామన్న భారత్ ఆకాంక్ష, ఉద్దేశాలు భుట్టోకు బాగా తెలుసు"నని భారత హైకమిషనర్ శ్రీ బి. ఎన్. హక్సర్ చెప్పారు.

భారత్ బ్లాక్‌మెయిల్ చేస్తోందని భుట్టో చేసిన ఆరోపణ గురించి బి. బి. సి విలేకరి అడిగినదానికి ఆయన పై సమాధానమిచ్చారు.

శాంతియుత ప్రయోజనాలకే అణు ప్రయోగం చేస్తున్నామని, భారత్‌లాగే బ్రిటన్‌కూడా చెప్పిందని ఆ విలేకరి అనగా "పూర్తిగా సైనికావసరాలకే బ్రిటన్ అణు ప్రయోగం చేసింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియట్ యూనియన్‌లు ఎప్పుడూ సైనికావసరాలకే అణుప్రయోగం చేశాయి. అన్యాయుధాలుగా అణుశక్తిని మార్చబోమని మేము ఎప్పుడూ చెప్తూనే ఉన్నాం" అన్నారు.

భారత్‌కు కెనడా అణుసాయం రద్దు

నౌకల నిలిపివేత

అటావా, మే 23

భారత్‌కు అన్నిరకాల అణుశక్తిసాయాన్ని రద్దుచేయాలని కెనడా నేడు నిర్ణయించింది.

భారత్‌కు అణు పరికరాలు, పదార్థాలు తీసుకువెళ్ళే నౌకలన్నిటినీ నిలిపివేస్తున్నామని విదేశాంగమంత్రి మిచెల్ షార్ప్ నిన్న వెల్లడించారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అణు ప్రయోగం సాధక బాధకాలపై చర్చ, రెండు దేశాల సంబంధాలపై సమీక్ష జరిగేవరకూ నౌకల రవాణా నిల్పివేయబడుతుందన్నారు.

ప్రయోగానికి వినియోగించిన ప్లుటోనియం భారత్‌కు ఎక్కడినుండి వచ్చిందో తెలుసుకోవాలనుకుంటున్నామన్నారు.

తాము యిచ్చిన ఇంధనం నుండి అది వచ్చి ఉంటుందని, 1956 ఒప్పందం మేరకు పంపిన రియాక్టర్‌లో ఉత్పత్తి చేసి ఉంటారని అన్నారు.

పారిశ్రామిక సరకుల రవాణా నిలిపివేత

పారిశ్రామిక సరకుల రవాణాకూడా నిలిపివేస్తామని షార్ప్ చెప్పారు. ఆహార వ్యవసాయ సహాయానికిమాత్రం అంతరాయం ఉండబోదన్నారు.

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 100.8 ఫారన్‌హీట్ డిగ్రీలు.

అణు పరీక్ష పాక్ భద్రతకు ముప్పుకాదు

భుట్టోకు వ్రాసిన లేఖలో శ్రీమతి గాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 23

భారతదేశం శాంతియుత ప్రయోజనాల నిమిత్తం జరిపిన అణు పేలుడు వల్ల పాక్ భద్రతకు ఎలాంటి ప్రమాదం వుండబోదని హామీ యిస్తూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పాక్ ప్రధాని భుట్టోకు లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

అణ్వాయుధాలను ఉత్పత్తి చేయరాదన్న భారత్ ప్రకటిత విధానాన్ని శ్రీమతి గాంధీ పునరుద్ఘాటించారని తెలుస్తున్నది.

భారతదేశం మే 18న జరిపిన అణు పేలుడు శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించుకొనే దిశగా ప్రథమమైన చర్య అని, దీన్ని ఏ దేశంకూడా మరో విధంగా తప్పుడుగా అవగాహన చేసుకోరాదని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు.

శాంతియుతమైన భారత పురోగతిని "అణ్వాయుధ బ్లాక్ మెయిల్"గా పరిగణిస్తూ భుట్టో చేసిన విమర్శకు సమాధానంగా ప్రధాని పై లేఖ వ్రాశారు.

అన్ని సమస్యలను శాంతియుతంగా, ద్వైపాక్షిక సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలనే సిమ్లా ఒప్పందం స్ఫూర్తితో రెండు దేశాలు నిర్ణయించిన దృష్ట్యా, భారత అణు పేలుడుపై నిరసనలు ప్రయోజనాలున్నట్లు చిత్రించటానికి కారణాలు లేవని శ్రీమతి ఇందిరా గాంధీ పేర్కొన్నారు.

శ్రీమతి గాంధీ తన లేఖలో భుట్టో వెల్లడించిన భయాందోళనలను విస్మృత్తి చేసినట్లు తెలుస్తున్నది. పరిస్థితులను సహేతుకంగా గుర్తించవలసిందిగా శ్రీమతి గాంధీ భుట్టోను కోరారు. అణుప్రయోగం జరపడం ద్వారా భారతదేశం అంతర్జాతీయంగా తనకుగల బాధ్యతలను దేనిని ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు.

భారతదేశం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తిని వినియోగించగలదని అణు ప్రయోగం జరిపిన మే 18న తాను చేసిన ప్రకటనను శ్రీమతి గాంధీ భుట్టో దృష్టికి తెచ్చారు. భారతదేశం అనుసరిస్తున్న శాంతియుత విధానాలను పాకిస్తాన్ అర్థం చేసుకొని, భయాందోళనలను వదిలి వేయాలన్న ఆకాంక్షను ప్రధాని వెల్లడించారు.

విశాలాంధ్ర

1974 మే 24 శుక్రవారం

పోలీసు దమనకాండ

రైల్వే కార్మికుల సమ్మె సందర్భంగా పోలీసులు ఎలాంటి దమనకాండకు పాల్పడలేదని రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ విజయవాడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఒక వైపు ప్రకటించుతున్న సమయంలోనే, రాజమండ్రిలో శాంతియుతంగా జరుగుతున్న బహిరంగ సభపై సాయుధ పోలీసులు దాడి చేశారు. ఉపన్యాసకులతో సహా 200 మందిని అరెస్టు చేశారు. సభను భగ్నం చేశారు.

వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులతో పుర ప్రముఖులతో చట్టబద్ధంగా జరుపుకుంటున్న బహిరంగసభను మంటిడించడం ఉపన్యాసకులను సైతం నిర్బంధ పూర్వకంగా సభా ప్రదేశంనుండి తరలించడం, ముందుగా ఎట్టి నిషేధాజ్ఞలను జారీ చేయకుండానే సభను భగ్నం చేయడం కనీస పౌర హక్కులను కాలరాయడం కాక మరేమిటి?

తమ కోర్కెల సాధనకై ఆఖరి సాధనంగా చట్టబద్ధమైన తమ సమ్మె హక్కును వినియోగించుకొని పనులకు గైరుహాజరవుతున్న కార్మికులను నిర్బంధ పూర్వకంగా తీసుకొనిపోయే అధికారం ప్రభుత్వానికి లేదు. కాని ఈ సమ్మె సందర్భంలో కార్మికులను నిర్బంధ పూర్వకంగా అనేక చోట్ల పనిలోనికి తీసుకొని వెళ్ళారు. ఇది ప్రజాతంత్ర హక్కులకు పూర్తిగా విరుద్ధం కాదా?

సమ్మె ప్రారంభమైనప్పటి నుండి పోలీసులు, సాయుధ రిజర్వుదళాలు రైల్వే కాలనీలమీద భీభత్సంగా దాడులు సాగించారు. ఇళ్ళలో జొరబడ్డారు. "డ్యూటీకు వెడతావా? పనికి హాజరవుతావా?" అని బెదిరించి, భయపెట్టి, స్త్రీలు పిల్లలు ఎదుట కార్మికులను పెడరెక్కలు విరిచికట్టి వ్యానులలోకి ఎక్కించుకొని రైల్వేస్టేషనులలోకి, షెడ్లలోకి తీసుకొనిపోవడం జరిగింది.

పోలీసులు ఇంత దారుణమైన దమనకాండను అనుసరించడం వలననే అనేక రైల్వే కాలనీలలో కార్మికులు, ఉద్యోగులే కాక వారి కుటుంబాలు కూడా యిళ్ళు వదలి యితర ప్రాంతాలకు వెళ్ళిపోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

దేశంలో అనేక చోట్ల రైల్వే కాలనీలకు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా లేకుండా చేయడం, బలవంతంగా యిళ్ళను ఖాళీ చేయించడం మరో వైపున సాగింది.

సమ్మెను అణచి వేయడానికి ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెద్ద యెత్తున పోలీసు దమనకాండను అనుసరిస్తున్నట్లు ఈ అన్ని ఉదంతాలను బట్టి స్పష్టం.

కనీస ప్రజాతంత్ర హక్కులను ఒక వైపు కాలరాస్తూ మరో వైపు పోలీసులు ఎట్టి దమనకాండకు పాల్పడలేదని ప్రకటించడం కేవలం బూటకం. ఇట్టి బూటకపు ప్రచారానికి దిగి ప్రజలను నమ్మించవచ్చునని అనుకోవడం కేవలం భ్రమ.

ఇట్టి దారుణదమనకాండను ఇప్పటికైనా అరికట్టని పక్షంలో కార్మికులలో ఆగ్రహావేశాలను రెచ్చగొట్టడానికే పరిస్థితులు మరింత వికటించడానికే దారితీయగలదనీ, కార్మిక సమ్మె వివాదం పరిష్కారించడం మరింత క్లిష్టం కాగలదని ప్రభుత్వానికి మా హెచ్చరిక.

లారీ బోల్తాపడి ఆరుగురు మృతి

హైదరాబాద్, మే 21

చిన్న ఉదయం చిత్తూరుజిల్లా పలమనేరు సమీపంలో మద్రాసునుంచి, బెంగుళూరు వెళుతున్న ఒక లారీ బోల్తాపడి ఆరుగురు మరణించారు. ఒకరికి గాయాలు తగిలాయి.

రీలోకలైజేషన్‌కు ఉన్నతాధికార కమిటీ

హైదరాబాద్, మే 22

అయకట్టుదార్ల ప్రయోజనం దృష్ట్యా నాగార్జునసాగర్, కె. సి. కెనాల్ క్రింద రీలోకలైజేషన్ చేపట్టేందుకు [illegible] సలహాలను సమీకరించేందుకు త్వరలో ఉన్నతాధికార కమిటీని ఏర్పాటు చేయనున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు [illegible] సమావేశంలో [illegible] ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతాప్ కోటయ్య [illegible] తెలిపారు.

ఖమ్మం వర్తకులు

వరంగల్, గుంటూరు [illegible] సమావేశంలో [illegible] ముఖ్యమంత్రి [illegible] శ్రీ కోటయ్య [illegible].

[illegible] 200 [illegible]

మెకా లేబర్ యూనియన్ 35 వ మహాసభ

విజయవాడ, మే 22

[illegible] హైదరాబాద్ [illegible] ప్రాంతీయ రైల్వే [illegible] ప్రకాశ్ మెకా లేబర్ యూనియన్ 35 వ మహాసభ డిమాండ్ చేసింది.

నిన్న జరిగిన ఈ మహాసభ [illegible] జరిగింది. శ్రీ ఎ. రామకోటయ్య అధ్యక్షత వహించారు.

[illegible] రైల్వే [illegible] సెంకటగిరి, [illegible], [illegible], [illegible], నాగార్జునసాగర్ [illegible] తెలిపింది. [illegible] రైల్వేలైను [illegible] చేశారు.

[illegible] హైదరాబాద్ [illegible] రైల్వేలైన్ [illegible] మహాసభ కోరింది. [illegible] మహాసభ [illegible] కోరింది.

సమ్మె చేస్తున్న రైల్వే కార్మికులపై ప్రభుత్వ దమనకాండను [illegible], కార్మిక [illegible] డిమాండ్ చేసింది. (వి. వి.)

[illegible] ముఖ్యమంత్రి శ్రీ కోటయ్య తెలిపారు.

[illegible] కార్మికులు [illegible] రాష్ట్ర ప్రభుత్వానికి [illegible] చెప్పారు.

ఆకేరుపై తక్షణమే ఆనకట్టల నిర్మాణం

తాలూకా కమ్యూనిస్టు మహాసభ డిమాండ్

మానుకోట, మే 20

ఆకేరుపై గుర్తూరు ఆనకట్టవద్ద ఆనకట్ట నిర్మించాలని. నిర్మాణంలో ఉన్న ఆరేడు ఆనకట్టలను వెంటనే పూర్తిచేయాలని యీనెల 15, 16 తేదీలలో జయ్యారంలో జరిగిన మానుకోట తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్ చేసింది.

మహాసభకు శ్రీ అప్పారావు [illegible] సర్వయ్య, శ్రీ పి. రాధాకృష్ణ, శ్రీమతి కొండపల్లి మోహనమ్మ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. సభకు 142 మంది ప్రతినిధులు హాజరయ్యారు. స్మృతిచిహ్నం స్థూపంవద్ద శ్రీ కొండపల్లి గోపాలరావు ఎర్రజెండాను ఎగురవేశారు.

స్మృతిచిహ్నంవద్ద పంజాబ ... ప్రారంభంలో మహాసభ రెండు నిముషాల పాటు మౌనం పాటించింది. మహాసభ ప్రాంగణం మొత్తం ఎర్రజెండాలతోను, తోరణాలతోను అలంకరించారు.

మహాసభలో శ్రీయుతులు నల్లమల గిరిప్రసాద్‌రావు, కొండపల్లి గోపాలరావు, యస్. వెంకట్రామయ్య, యస్. మోహన్‌రావులు వివిధ సమస్యలపై ప్రసంగించారు.

శ్రీ యం. వెంకట సుబ్బ ప్రవేశపెట్టిన నివేదికపై జరిగిన చర్చలో 28 మంది పాల్గొన్నారు.

ఆకేరు, పాకాల ఏర్లపై డిప్ప యిడుగేషన్ పథకాలు, ఎరువుల సప్లయి, తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాలపై జరుగుతున్న గూండాదాడుల తదితర సమస్యలపై తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

47 మంది గల నూతన కౌన్సిల్ శ్రీ మదుసు సర్వయ్య అధ్యక్షతన సమావేశమై శ్రీ మూలంతి వెంకటనుల్లా కార్యదర్శిగా, శ్రీ పసుపాటి మల్లారెడ్డి సహాయ కార్యదర్శిగా 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

ఊరేగింపు

మహాసభ ముగిసిన అనంతరం రెడ్‌షర్ట్ వలంటీర్లు ముందుభాగాన నడవగా బ్యాండు మేళాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది. ఆ తరువాత గ్రామ పంచాయితీ శ్రీ పింగు సర్వయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు నల్లమలగిరి ప్రసాదరావు, కొండపల్లి గోపాలరావు, మోహన్‌రావు, వెంకటరామయ్య, వెంకటసుబ్బ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ నల్లమల సరసింహారావు ఏకపాత్రాభినయం, శ్రీ వసం కృష్ణమ్మ దళం బుర్రకథ చెప్పడం జరిగింది. సభకు 1500 మంది వచ్చారు.

వెంకటేష్ ఖని షాఫ్ట్ ప్రారంభము

కొత్తగూడెం, మే 20

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం డివిజన్‌లోని వెంకటేష్ ఖని వద్ద ప్రత్యేక షాఫ్ట్‌ను ఈనెల 18న కాలరీస్ ఏజెంట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈషాఫ్ట్ త్రవ్వకం 1962లో ప్రారంభించి 30 మీటర్లు పూర్తి చేశారు. ఈ షాఫ్ట్ ద్వారా 800 [illegible] నిమిషమునకు [illegible] కార్మికులు [illegible]. [illegible] 1974 జనవరి 1 వ తారీఖు నుండి 8 [illegible] కార్మికులు సమ్మె చేశారు.

షాఫ్ట్ ప్రారంభోత్సవం ముందు [illegible] శ్రీ ఎ. [illegible] ఎర్రజెండా ఎగురవేశారు. [illegible] శ్రీ ఆర్. పి. [illegible] ప్రస్తుతం [illegible] కార్మికులందరూ [illegible] సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సింగరేణి ... యూనియన్ [illegible] కౌన్సిల్ సభ్యులు శ్రీ [illegible] సర్వయ్య శ్రీ [illegible] అధ్యక్షతన [illegible] శ్రీ [illegible] కార్మికుల [illegible] సమస్యలను పరిష్కరించాలని కోరారు. [illegible] యూనియన్ [illegible] విజ్ఞప్తి చేశారు.

అనంతరము [illegible] ఏర్పాటు చేసినారు.

సోమదేవరపల్లి పార్టీ సమితి విస్తృత సమావేశం

సోమదేవరపల్లి, మే 16

[illegible] జిల్లా సోమదేవరపల్లి గ్రామ కమ్యూనిస్టుపార్టీ విస్తృత సమావేశం ఈనెల [illegible] తేదీన జరిగింది. సమావేశానికి శ్రీ [illegible] సర్వయ్య అధ్యక్షత వహించారు.

గ్రామ పార్టీ కార్యదర్శి శ్రీ [illegible] జరిగిన [illegible] వ్యవసాయ కార్మిక [illegible] గురించి వివరించారు.

గ్రామ [illegible] సహాయ కార్యదర్శి శ్రీ [illegible], [illegible] వ్యవసాయ కార్మికసంఘం [illegible] కార్యదర్శి శ్రీ [illegible] ప్రసంగించారు.

రైల్వే కార్మికుల [illegible] తీర్మానించింది. [illegible] ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] సమావేశం ముగిసింది.

విద్యార్థుల, యువకుల ప్రదర్శన

అనంతపురం, మే 18

అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, విద్యార్థులకు 1971 నాటి ధరలకు ఆహార పదార్థాలను సప్లయి చేయాలని, స్కాలర్ షిప్పులు మొత్తాలను పెంచాలని కోరుతూ ఈ నెల 7వ తేదీన సుమారు 80 మంది విద్యార్థులు, యువకులు అనంతపురం వీధులలో పెకల్ ర్యాలీ నిర్వహించారు. మార్చి 26వ తేదీన ర్యాలీలో [illegible] అఖిలభారత యువజన సమాఖ్య, విద్యార్థి ఫెడరేషన్, యూత్ కాంగ్రెస్, సమతా విద్యార్థి యూనియన్, సమయ్య ... ఇచ్చిన పిలుపు అందుకుని అనంతపురం జిల్లా విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రదర్శనకు శ్రీ [illegible], పి. సాంబశివ, శ్రీనివాసులు [illegible], ఆదినారాయణ, రియాజ్, [illegible] నాయకత్వం వహించారు.

బహిరంగసభ

అనంతపురం, మే 16

యువజన పార్టీ [illegible] ఈ నెల 8 వ తేదీన అనంతపురం పట్టణ కమ్యూనిస్టు సమితి అధ్యక్షుడు అధిక ధరల సమస్యపై బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ గురుకాంతయ్య అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు [illegible], పెద్దన్న, పి. సాంబశివ, వి. [illegible] ప్రసంగించారు.

సిద్దిపేటలో సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఏర్పాటు

సిద్దిపేట, మే 14

శాసనమండలి సభ్యులు శ్రీ కె. యల్. నరసింహారావు గత నెల 28 వ తేదీన సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌ను ప్రారంభోత్సవం చేశారు.

సభకు శాసనసభ్యులు శ్రీ యస్. రామ [illegible] అధ్యక్షత వహించారు. [illegible] ఈ కౌన్సిల్ ఏర్పడింది. శ్రీ [illegible] ఈ సందర్భంగా కార్మికవర్గ ప్రాముఖ్యతను గురించి చెప్పారు.

మే డే సభ

మే డే సందర్భంగా యిక్కడ సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ [illegible] మూర్తి ట్రేడ్ యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ కిషోర్ ప్రసంగించారు.

అధికధరల వ్యతిరేక ప్రదర్శన

మే 8 వ తేదీన అధికధరలకు వ్యతిరేకంగా యిక్కడ పెద్ద ఊరేగింపు జరిగింది. తరువాత గాంధీచౌక్ వద్ద శ్రీ [illegible] అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీయుతులు [illegible], [illegible], [illegible] ప్రసంగించారు.

వ్యవసాయ కార్మికుల సమ్మె

కొల్లాపూర్, మే 14

సంవత్సరానికి రు. 1500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఆరవ తేదీనుండి కొల్లాపూర్ తాలూకా కొప్పు నూరు గ్రామ వ్యవసాయ కార్మికులు సమ్మె చేస్తున్నారు.

సమ్మె చేస్తున్న వ్యవసాయ కార్మికులను భూస్వాములు బెదిరిస్తున్నారు. నానాదుర్భాషలాడుతూ యిబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. వ్యవసాయ కార్మికులు ఐక్యంగా సమ్మెను కొనసాగిస్తున్నారు.

పూరెళ్ళ హరిజనవాడ వద్ద అడ్డుకట్ట

శ్రీ వరదప్ప హామీ

[illegible], మే 21

కర్నూలు జిల్లా [illegible] తాలూకా ముక్కెళ్ళ పంచాయతీకి చెందిన పూరెళ్ళ గ్రామం హరిజనవాడ ఒక వాగుకు ఆనుకొని వుండి, వర్షాకాలంలో వాగులు నీటి ప్రవాహంతో వస్తాయి. ఆకారణ వసమయంలో హరిజనవాడ నిలుపుదలకు [illegible] గుడిసెలు వరదలో కొట్టుకుపోవడం, పశువులు కొట్టుకుపోవడం తరచూ జరుగుతూ వుంటుంది.

ఈ విషయమై [illegible] శాసనసభ్యులు శ్రీ [illegible] మండల [illegible] శ్రీ పి. పి. [illegible] గ్రామ [illegible] హరిజనవాడ [illegible] కట్ట నిర్మాణానికి వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. [illegible] శ్రీ వరదప్ప [illegible].

ఇసుకలో దగ్ధం

[illegible], మే 21

[illegible] జిల్లా [illegible] తాలూకా [illegible] గ్రామ [illegible].

విజయవాడ డివిజన్ రైల్వే కార్మికులకు విజ్ఞప్తి

జాతీయ సమన్వయ సంఘం ఆదేశాలను మాత్రమే పాటించాలనీ, పుకార్లకు లోనుకావద్దని హెచ్చరిక

విజయవాడ, మే 22

రైల్వే కార్మికుల జాతీయ సమన్వయ సంఘం విజయవాడ డివిజన్ ఈ దిగువ ప్రకటనగావించుతోంది.

గత 18 రోజులుగా దేశమంతటా రైల్వే కార్మికులు వీరోచితంగా సమ్మెను సాగించుతున్నారు. ఈ సమ్మెను భగ్నం చేయుటానికి ప్రభుత్వం అనేక పన్నాగాలను పన్నింది. గత చేసిన రోజులలో ఊహించలేనంత దమనకాండను జరిపింది. సమ్మె చేయడానికి అందరూ ... కార్మికులకుగల చట్టబద్ధమైన హక్కును కాలరాసి నిర్బంధ పూర్వకంగా కార్మికులను ఇళ్ళనుండి తీసుకొనిపోయి పనిచేయించడం కొనసాగిస్తున్నది.

అయినప్పటికీ విజయవాడ డివిజన్‌లోను, దక్షిణమధ్య రైల్వేలోను కార్మికులు, ఉద్యోగులు రైల్వేలో సమ్మెలో పాల్గొన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు. అనేకమంది జైళ్ళకు వీరోచితంగా వెళ్ళారు.

శాంతియుతంగా కార్మికులు జరుపుతున్న సమ్మెను పిరికిపందలుగా ... నాశనం చేయుటానికి ఎంత ప్రయత్నించినప్పటికీ సమ్మెను అణచివేసే ప్రభుత్వం చేయలేకపోయింది.

సమ్మెలో ఉక్కుకంఠంగా పాల్గొంటున్న కార్మికులను బెదిరించి భయపెట్టి, యిళ్ళపై దాడులు చేసి కొంతమందిని పనులలోకి తీసుకొని పోవడంలో ప్రభుత్వం కృతకృత్యం గావచ్చు. కాని అత్యధికసంఖ్యాక కార్మికులను ప్రభుత్వం లొంగదీయలేకపోయింది. నిర్బంధంవల్ల పనులలోకి వెళ్ళినవారుకూడా తిరిగి సమ్మెలో చేరుతున్నారు. వేలాది వ్యాపితంగా సమ్మెకు ప్రజలు సానుభూతి చూపిస్తున్నారు. అన్ని కార్మికసంఘాలు మన సమ్మెను బలపరుస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, వాణిజ్యసంఘాలు, న్యాయవాదులు, డాక్టర్లు మన సమ్మెకు తోడ్పాటును అందిస్తున్నారు.

మన కోర్కెలు ప్రాతిపదికగా ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించాలని అఖిలపక్ష నాయకులందరినీ వినతిచేస్తూ, ఇతర ప్రతినిధులు అనుసంధానించాలని వివిధ ట్రేడ్ యూనియన్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. నిరవధికంగా మన సమ్మెకు సహాయం చేయటానికి అనేక కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ముందుకొస్తున్నాయి.

ఇట్టి పరిస్థితులలో రైల్వే కార్మికులందరూ ఐక్యంగా నిలిచి సమ్మెను విజయవంతంగా సాధించవలసిన అవసరం ఉంది. ఈ సమ్మె ... రైల్వే కార్మికుల ... పుకార్లను నమ్మకుండా అభివృద్ధి తోడ్పాటును విజయవంతం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

సమ్మెను విరమించాలని కొన్ని పుకార్లు పుట్టిస్తూ ... రైల్వే కార్మికులను ... కేంద్ర సమన్వయ సంఘం ఆదేశాలను మాత్రమే పాటించవలెనని, [illegible] సంఘం ప్రకటనల ద్వారా వచ్చిన ఆదేశాలు మాత్రమే పాటిస్తూ మీరు సమ్మెను కొనసాగించాలని సూచనలు అందజేస్తూ మరి ఇందు మూలంగా తెలియజేస్తున్నాం.

రైల్వే సమ్మెపట్ల సంఘీభావం

ఏలూరు, మే 22

రైల్వే సమ్మెపట్ల సంఘీభావంగా ఏలూరు పట్టణంలో ఎ. యల్. ఐ. సి. ఉద్యోగులు, గ్రామీణ బ్యాంకు, నిమ్న కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు మే 15 సమ్మెలో పాల్గొన్నారు.

ఆరెస్టులు

ఈ ప్రాంతంలోని ఏకగ్రీవంగా, వేటపాలెం, చీరాల రైల్వే క్వార్టర్స్‌లో పోలీసులు ప్రవేశించి ఉద్యోగులను నిర్బంధంగా పని లోకి పంపుతున్నారు. రైల్వే స్టేషనుల వద్ద పోలీసులు చాలా అవసరంగా ప్రవర్తిస్తున్నారు. ఇంత 1919 నాటి నిర్బంధ కాండను గుర్తుకు తెస్తున్నదని ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ ముప్పన సూర్యప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు.

13వ తేదీన చీరాలలో శ్రీయుతులు ఏ. అంజయ్య, డి. ఆరోగ్యం, సుబ్బరామయ్య, కె. పోతురాజు, బి. ఇబ్రాహిమ్, కె. పిలిప్స్, డి. వెంకటేశ్వర్లును అరెస్టు చేయడం జరిగింది.

పెద్దాపురంలో

రైల్వే సమ్మెకు సంఘీభావంగా పెద్దాపురంలో బ్యాంకు ఉద్యోగులు మే 15 వ సమ్మెలో పాల్గొన్నారు.

ఆనపర్తిలో

ఆనపర్తిలో బి. యస్. టి. డి. కార్మికులు 2000 మంది మే 15 సమ్మెలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు లారీ యూనియన్ అధ్యక్షులు శ్రీ నేతల గోవింద రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు ప్రసాదరావు, జానా రెడ్డి, పత్తి రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

పందలపాకలో

పందలపాకలోని శ్రీ రామ చంద్రా స్పిన్నింగు మిల్లు కార్మికులు ఈనెల 15 వ రైల్వే సమ్మెను బలపరుస్తూ సమ్మె చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కె. బంగారయ్య అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు యస్. వెంకటరెడ్డి, రాముడు, సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

మధిరలో ప్రజాప్రదర్శన

మధిర, మే 21

రైల్వే కార్మికుల సమ్మెను బలపరుస్తూ కార్మికుల కోర్కెలను అందిస్తూ, ఈ నెల 17 వ తేదీన మధిరలో ప్రజా ప్రదర్శన జరిగింది.

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

రైల్వే కార్మికులు జరుపుతూ వున్న సమ్మెపట్ల సంఘీభావం ప్రకటిస్తూ, ఈ నెల 15 వ తారీఖున మధిరలో బ్యాంకు ఉద్యోగులు సమ్మె జరిపారు.

అకవరపు విల్వాల పరిశీలన

అల్లగడ్డ డిప్యూటీ తహసీల్దారుచే

అల్లగడ్డ, మే 21

కర్నూలుజిల్లా, అల్లగడ్డ తాలూకా సెట్టివెల్లి గ్రామము [illegible] ఈ నెల 12వ తేదీన వెంకట గోపాలయ్య షెట్టి ... మండి అల్లగడ్డ డిప్యూటీ తహసీల్దారు 17 ట్రక్కుల 350 లీటర్ల కిరసనాయిలు స్వాధీనం చేసుకొన్నారు.

గ్రామ నివాసులకు [illegible] కిరసనాయిలు ... పంపిణీ చేయకుండా ... బ్లాకులో అమ్ముతున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎ. పి. బుకింగ్ పునరుద్ధరణ

నల్లచెర్వు, మే 22

దెందలూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌తో [illegible] ఎ. పి. ఆర్. టి. సి. బుకింగును పునరుద్ధరించాలని [illegible] ఉత్తర్వు యిచ్చింది.

[illegible] పాయింట్ [illegible] బుకింగ్‌ను పునరుద్ధరించడం జరుగుతుంది.

[illegible] ప్రారంభానికి [illegible].

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, మే 22

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం నేడు ప్రారంభమైంది.

రైల్వే సమ్మె పూర్వరంగంలో ప్రత్యేక ...

సేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఉద్యోగుల ఆందోళన

విజయవాడ, మే 16

విజయవాడలో చాలాకాలంగా ఉన్న నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ తరలించరాదని, ఈ కార్యాలయ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు.

[illegible] ప్రాంతీయ [illegible] విజయవాడలో నిర్మించిన [illegible] స్వంతంగా [illegible] హైదరాబాద్‌లో ఏడాదికి [illegible] వేల అద్దె చెల్లించవలసిన పరిస్థితులు ఏర్పడతాయని, పైగా [illegible] విజయవాడ చుట్టుపక్కల జరుగుతున్నాయని ఉద్యోగులు తెలియజేస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రస్థానంలోనే ఈ కార్పొరేషన్ కార్యాలయం ఉండడం అటు రైతాంగానికి ... అందరికీ ... ఈ కార్యాలయాన్ని విజయవాడనుండి తరలించడం ప్రయోజనకరం కాదని వీరు అభిప్రాయపడుతున్నారు.

సోషలిస్టుపార్టీ సత్యాగ్రహం

తిరువనంతపురం, మే 22

రైల్వే కార్మికుల సమ్మెపట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు రాజ్ నారాయణ్, మధు లిమాయె, శ్రీ కర్పూరీ ఠాకూర్, [illegible] సహా నాయకులు ... కేంద్ర సత్యాగ్రహం జరిపారు.

అంతకుముందు ప్రదర్శన జరిగింది.

[illegible] కార్యక్రమం సమస్యను ... రైల్వే సమ్మె ... ప్రభుత్వ ... పరిష్కరించాలని ...

[illegible] పార్టీ మే 8 వ తేదీన నిర్వహించిన ... కార్యవర్గ ... రాజకీయ పరిస్థితిపైనా తీర్మానం ...

భద్రాచలం పట్టణ కమ్యూనిస్టుపార్టీ 2 వ మహాసభ

ఫెర్రీ స్టేషన్, చౌక డిపోలకై డిమాండ్

భద్రాచలం, మే 21

ఈ నెల 12 వ తేదీన భద్రాచలం పట్టణ కమ్యూనిస్టుపార్టీ 2 వ మహాసభ శ్రీ యం. మురహరిరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ గిరిప్రసాద్, ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, డివిజనల్ కార్యదర్శి శ్రీ కె. భూపతిరావు సభకు హాజరయ్యారు.

శ్రీ గిరిప్రసాద్ జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై రిపోర్టు యిచ్చారు. పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ప్రవేశపెట్టిన కార్యదర్శి రిపోర్టుపై చర్చ జరిగిన తరువాత ఆమోదించబడింది. తిరిగి శ్రీ ఏలూరి శ్రీనివాసరావు కార్యదర్శిగాను, శ్రీ కె. మురహరిరావు కోశాధికారిగాను, మరి 13 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

250 ఎకరాల సహకార క్షేత్రం

బంజరుసాగుదార్ల ఉత్సాహం

నూజివీడు, మే 22

కృష్ణాజిల్లా బలిహీనవర్గాల సహకార సంఘం యాజమాన్యం క్రింద నూజివీడు తాలూకా ముక్కొల్లుపాడు శివారు నర్సాపురం ప్రాంతంలోయున్న 250 ఎకరాల పట్టా పొందిన 119 మంది పేదరైతులు సహకార సంఘంలో చేర్పుకొని సహకార ప్రాతిపదికపై సాగుకుగాను ప్రభుత్వం రు. 2 లక్షలు గ్రాంటు యిచ్చింది. ఇప్పటికే ఈ భూమిలో మూడు దిగుడుబావులు త్రవ్వారు. ఏడు పుష్కలంగావుంది. వ్యవసాయ పనులకు లోగా విద్యుత్ సరఫరా, పంపుసెట్ల ఏర్పాటుకు ఆవసరమైన చర్యలుతీసుకుంటున్నారు.

ఈ పథకాన్ని అమలుపరచడం గురించి కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నారు. ఇంకా ఈ భూమిలో 5, 6 దిగుడుబావులు వేయవలసివుంది.

ఈ పథకం ఈ ప్రాంతంలోని బంజరు సాగుదార్లందరికీ ఉత్సాహాన్ని కల్గిస్తున్నది.

తాలూకాలో సాగుకు లాయకీ అయిన పోరంబోకు బంజరు యింకా 6, 7 వేల ఎకరాలు వడావుడిగా వుంటున్నవి. వీటన్నింటిని గత 10, 15 సం॥ లుగా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన పేద ప్రజలు ఆక్రమించి సాగుచేస్తున్నారు. ఈ బంజర్లు కూడా పేదలకు పట్టాలు యిచ్చి సహకార వ్యవసాయం ఏర్పాటు చేస్తే, పేద ప్రజల సమృద్ధరణకు ఆహారోత్పత్తికి ఎంతో తోడ్పడగలదు.

బంజరు భూములు పంపిణీ

నూజివీడు, మే 22

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ఇచ్చిన ప్రత్యేక ఉత్తర్వుల ననుసరించి ఈ నెల ఒకటి నుండి నూజివీడు తాలూకాలో 175 యకరాల బంజరు భూమిని 128మందికిపైగా పేదలకు పట్టాలుయివ్వడం జరిగినది. ఈ తాలూకాలో యింతవరకు మొత్తము 4256 ఎకరాల భూమిని 3878 మంది భూమిలేని నిరుపేదలకు పట్టాలు యివ్వడమైనదని నూజివీడు తహసీల్దారు తెలియజేస్తున్నారు.

ప్రమాదంలేకుండా ఫ్లూటోనియం వినియోగం

న్యూఢిల్లీ, మే 22

ప్రపంచంలోకల్లా అత్యంత విషపూరితమైన ఫ్లూటోనియం ఉత్పత్తి దాని ప్రయోగంలో భారత శాస్త్రజ్ఞులు సాంకేతిక నిపుణులు గొప్ప ప్రతిభ, నైపుణ్యం ప్రదర్శించారని బి. ఎ. ఆర్. సి. శాస్త్రవేత్తలు విలేకరులకు తెలిపారు.

ఫ్లూటోనియం స్మృతిపథంలో ... తాత్విక ఎదార్థాలలోకెల్లా ప్రమాదకరమైంది.

ఫ్లూటోనియం ఉత్పత్తికై ప్రాంబేలో రు. 4 కోట్ల 50 లక్షల వ్యయంతో కర్మాగారం నిర్మించారు. నాలుగు అంగుళాల మందం ఉండే గోడలున్న ఈ [illegible] శాస్త్రజ్ఞులు పనిచేశారు. ముఖానికి ముసుగులు, చేతులకు చేతి గుడ్డలతో కదిలే యంత్రాలవంటి తొడుగులతో గాలిచొరని దుస్తులు ధరించి వారు ప్రయోగం జరిపారు.

తగినంత ఫ్లూటోనియం ఉత్పత్తి చేయగలమని, నాణ్యమైన కేంద్రకాలను ప్రయోగించగలమని ...

అయితే భారత్ ఉత్పత్తి చేయగల ఫ్లూటోనియం అంతా రాజస్థాన్ కేంద్రం అణు విద్యుత్ కేంద్రానికే సరిపోతుంది.

పై అంశాలతో భారత దేశాన్ని అణ్వస్త్ర దేశంగా అనుకోవలసిన పనిలేదని, అణ్వస్త్రాలను తయారు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, సమ్మె ... శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

[illegible] 40 కిలోల [illegible] కిలోలకు ఫ్లూటోనియం తయారు చేయగల సామర్థ్యం. ప్రాంబే రియాక్టర్‌లో ఇప్పటికి 90 కిలోల ఉత్పత్తి అయింది. ఒక అణుబాంబుకు 10 కిలోల ఫ్లూటోనియం అవసరమని అమెరికా, బ్రిటన్ నిపుణులు అంచనా వేసినట్లు తెలియవస్తోంది.

1972 లో ప్రారంభించిన స్టాకు రియాక్టరు పూర్తిగా పని చేసినపుడు సంవత్సరానికి 18 కిలోల ఉత్పత్తి ఉంటుంది.

ఎస్. ఎస్. సి. ఎగ్జామినర్లకు, సిబ్బంది భత్యం పెంచాలి

హైదరాబాద్, మే 22

ఎస్. ఎస్. సి. పరీక్షలను నిర్వహించే వారికి, ఇన్విజిలేటర్లకు, అసిస్టెంట్ ఎగ్జామినర్లకు, సిబ్బందికి భత్యం పెంచాలని టీచర్స్ యూనియన్ ప్రతినిధివర్గం విద్యామంత్రిని కోరింది.

టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ శ్యామసుందరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రాఘవాచారి నాయకత్వాన ఈ ప్రతినిధివర్గం నిన్న ఉదయం మంత్రి శ్రీ పి. వి. కృష్ణారావును సెక్రటేరియట్‌లో కలుసుకుంది.

ప్రస్తుతం ఎగ్జామినర్లకు ఒక్కొక్క స్క్రిప్టుకు రు. 1/- చొప్పున చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ కార్యదర్శి, డి. పి. ఐ. లతో వ్యక్తిగతంగా చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. భత్యం పెంపు విషయం సానుభూతితో పరిశీలిస్తామన్నారు.

వివిధ కేంద్రాల్లో ఇప్పుడు జరుగుతున్న వాల్యుయేషన్ క్యాంపుల ముందు సమస్యలు పరిష్కరించాలని ప్రతినిధివర్గం కోరింది. (వి. వి.)

షెడ్యూల్ కులాలకు ఫైనాన్స్ కార్పొరేషన్

హైదరాబాద్, మే 22

రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలవారి సహాయార్థం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

షెడ్యూల్ కులాల అభివృద్ధికి ఉద్దేశించిన పథకాల అమలును ఈ కార్పొరేషన్ అర్థిక పరంగా సమీకరిస్తుంది. ఇంకా ఇతర విధాలుగాకూడా షెడ్యూల్ కులాలకు చెందిన వారికి సహాయం అందచేస్తుంది.

త్వరలోనే రిజిస్టర్ కానున్న ఈ కార్పొరేషన్ హెడ్‌క్వార్టర్స్ హైదరాబాద్‌లో ఉంటుంది.

షెడ్యూల్ కులాల అభివృద్ధికిగాను వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమల రంగంలో ఈ కార్పొరేషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు అమలుపరుస్తుందని అధికారులు తెలిపారు.

రెండవ దశలో స్టేట్ కార్పొరేషన్ అనుమతితో సహకార సంస్థలను రూపొందించేందుకుగాను ప్రతి జిల్లాలో సహకార సంఘాలు ఏర్పాటు చేస్తారు.

ఇది రాష్ట్రస్థాయి కార్పొరేషన్‌కు అనుబంధ సంస్థలుగా ఉంటాయి.

విప్లవ ప్రభుత్వంతో ఫ్రాన్స్ దౌత్య సంబంధాలు

పారిస్, మే 22

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ దౌత్య కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఫ్రాన్స్ నేడు అంగీకరించింది.

దౌత్య కార్యాలయ ప్రతినిధులకు, దౌత్యాధికారులకు ఉండే కొన్ని సౌకర్యాలు ఇవ్వనున్నారు. అయితే దాని అర్థం విప్లవ ప్రభుత్వంతో పూర్తి దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్లు కాదని అధికార వర్గాలు తెలిపాయి.

తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని యిప్పటికే 38 సోషలిస్టు, ఆఫ్రికా, ఆసియా దేశాలు గుర్తించాయి. స్కాండినేవియా దేశాలలో సహాయార్థ కేంద్ర కార్యాలయం ఉన్నాయి.

పారిస్‌లోని విప్లవ ప్రభుత్వ సమాచార కార్యాలయాధిపతి పామ్‌వాన్ బా దౌత్యకార్యాలయ అధిపతిగా వుంటారు.

తెలుగు మహాసభ చిహ్నం చిత్రం పోటీ

హైదరాబాద్, మే 22

వచ్చే తెలుగు నూతన సంవత్సర సందర్భంగా జరిగే ప్రపంచ తెలుగు మహాసభ చిహ్నపటిక చిత్రకారులు దిద్దిపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

సమైక్యత, జాతీయసమగ్రత, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సాంస్కృతిక సమైక్యతా భావనలను ప్రతిబింబించే విధంగా ఈ చిహ్నం ఉండాలని తెలిపింది.

పోటీలో మొదటి బహుమతి రు. 500, రెండవ బహుమతి రు. 300, మూడవ బహుమతి రు. 200 గా ప్రకటించారు.

విద్యాధరపురంలో బహిరంగసభ

విజయవాడ, మే 22

స్థానిక విద్యాధరపురంలో యీనెల 19వ తేదీన మే డే ఉత్సవాలకు ఎదురు ... కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పెద్ద బహిరంగసభ జరిగింది.

దాదాపు [illegible] మంది హాజరైన యీ బహిరంగ సభకు శ్రీ అంబటి [illegible] అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని ... ప్రసంగిస్తూ మేడే ప్రాముఖ్యతను, రైల్వేకార్మికుల పోరాటాన్ని వివరించారు. రైల్వే కార్మికులపై జరుగుతున్న దమనకాండను ఖండించుతూ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సభానంతరం ఆరుద్ర నాటక కళాసమితి వారు "నేనుకూడా విద్రోహి" అనే నాటకాన్ని ఉత్సాహంగా ప్రదర్శించారు.

కార్మికుల డిమాండ్ల ప్రాతిపదికపై చర్చలు

కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, మే 22

రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ కమిటీ సమర్పించిన డిమాండ్ల ప్రాతిపదికపై సమ్మె విరమణకు సంబంధించి జరిగే చర్చలు వుండాలని కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకులు నేడిక్కడ స్పష్టం చేశారు.

ప్రభుత్వం ఇందుకు అంగీకరించేట్లు చూసేందుకు సమ్మె కొనసాగించాలని వారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగుల సమ్మె పరిష్కార పథకంపై వివిధ రకాల వార్తలు పత్రికలలో వస్తున్నాయని నేడిక్కడ జరిగిన సమావేశం అనంతరం చేసిన ప్రకటనలో వారు పేర్కొన్నారు.

గౌరవప్రదమైన ఒప్పందానికి వచ్చేందుకు మార్గాలను అన్వేషించేందుకు మాతో మేము చర్చలు జరుపుతున్నాము.

కార్యాచరణ కమిటీ సమర్పించిన డిమాండ్ల ప్రాతిపదికపై చర్చలు జరగాలనే మేము ఏకాభిప్రాయంతో వున్నాము. అని వారు తెలిపారు.

నేటి సమావేశంలో పార్లమెంట్ సభ్యులు యుపి. యం. బెనర్జీ ఎ. ఐ. టి. యు. సి. నాయకులు శ్రీ పి. రామమూర్తి, సోషలిస్టు నాయకులు శ్రీ యస్. యం. జోషి, మధులిమాయే, మధుదండావతే, జనసంఘ్‌కు చెందిన శ్రీ డి. బి. తెంగడి పాల్గొన్నారు.

అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, మే 22

రైల్వేలలో సమ్మెకు ముందు పరిస్థితి ఏర్పడేటంతో దూర ప్రాంత ప్యాసింజర్ సర్వీసులతోపాటు ముఖ్యమైన రైళ్ళ రాకపోకలను పునరుద్ధరించాలని అధికారులు నిర్ణయించినట్లు రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

"న్యూఢిల్లీ - కొచ్చిన్‌ల మధ్య జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ రేపు కొచ్చిన్ నుండి నడుపబడనున్నది. న్యూఢిల్లీ నుంచి 25వ తేదీన యీ రైలు నడుపబడుతుంది."

"అమృతసర్ - న్యూఢిల్లీ - హౌరా సెక్షన్‌లో ముఖ్యమైన డీలక్స్ సర్వీసులు కూడా పునరుద్ధరించబడనున్నాయి. ఈ సర్వీసులు హౌరా నుంచి 25వ తేదీ నుంచి, అమృతసర్ నుంచి 26వ తేదీనుంచి ప్రారంభించబడతాయి.

బొంబాయినుంచి "స్వర్ణ (గోల్డెన్) రాణి" రేపటి నుంచి పునరుద్ధరించబడుతుంది. అహమ్మదాబాద్-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ నేటినుంచిపునరుద్ధరించబడింది.

"దక్షిణ రైల్వేలో కాకినాడ-మద్రాసుల మధ్య సర్కార్ ఎక్స్‌ప్రెస్, హౌరా-మద్రాస్ జనతా, తిరువనంతపురం మద్రాసు ఎక్స్‌ప్రెస్, బెంగుళూర్-మైసూర్ ఎక్స్‌ప్రెస్ నేటి నుంచి పునరుద్ధరించబడ్డాయి".

గత రెండు వారాలుగా సిమెంట్, ఎరువులు, పెట్రోలియం పదార్థాలు, సల్ఫర్, జిప్సమ్, సున్నపురాయి, బొగ్గు, మాంగనీస్ వంటి ముడి పదార్థాలను గణనీయంగా రవాణా చేసినట్లు ఆయన చెప్పుకున్నారు.

సింగరేణి, సెంట్రల్ ఇండియా బొగ్గు గనుల నుంచి బొగ్గు రవాణా నిరాటంకంగా జరిగిందని ఆయన చెప్పారు.

కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 22

రైల్వే ఉద్యోగులు వారి కుటుంబాలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు రైల్వే కాలనీలను సందర్శించవలసిందిగా పోస్టుమెన్లను రైల్వే ఉద్యోగుల కార్యాచరణ కమిటీ నేడిక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

సమ్మెను కొనసాగించాలని స్థానిక ప్రాంతీయ సమన్వయ కమిటీలు దీక్షతో వున్నాయని ఆ ప్రకటన పేర్కొంది.

గత రెండువేల ఉద్యోగుల అరెస్టు చేయబడగా, 30 వేలమందిని సర్వీసునుండి తొలగించడం జరిగిందని, తొలగించటంగాని అరెస్టు చేయటంగాని కార్యాచరణ కమిటీ తెలిపింది.

రైల్వే గార్డు సెక్యూరిటీ చే హత్య

బరోడా, మే 22

డి. వింగ్ రోడ్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ ఒకరు రైల్వే రక్షకదళం హత్య చేయటంతో ఢిల్లీ - బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ ఇక్కడికి వచ్చేసరికి గంటలు ఆలస్యంగా నిల్చిందని బరోడా రైల్వే స్టేషన్ మాస్టర్ నేడిక్కడ చెప్పారు.

డి వింగ్ రోడ్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్, కానిస్టేబులు ఘర్షణ జరిగింది. కానిస్టేబులు కాల్పులు జరుపగా ఆయన మరణించారని ఆయన చెప్పారు.

రమణయ్య అరెస్టు

రాజమండ్రి, మే 22

రాజమండ్రి సదర్లాండ్ రైల్వే కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్, సదర్లాండ్ కార్మిక నాయకులు శ్రీ ఎ. వి. రమణయ్య నేడు సాయంత్రం ఇక్కడ పోలీసులు అరెస్టు చేసి వెల్లూరు జైలుకు తరలించారు.

శాసన మండలికి ఏకగ్రీవంగా ఎన్నిక

హైదరాబాద్, మే 22

ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజక వర్గంనుండి శాసన మండలి ఉపాధ్యక్షులు సయ్యద్ ముఖాస్సిర్ షా ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికయ్యారు.

ఈ నియోజక వర్గంనుండి ఆయన ఒక్కరే నామినేషన్ వేశారు. తొమ్మిది స్థానిక సంస్థల నియోజక వర్గాల నుండి పోటీ చేసేందుకు మొత్తం 39 మంది నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు యీ రోజుతో ముగిసింది.

నిజామాబాద్ జిల్లా నియోజక వర్గంనుండి అత్యధిక మంది 10 నామినేషన్లు వేశారు. నల్గొండ, కరీంనగరు జిల్లాల నుండి మూడు నామినేషన్లు వేశారు. వరంగల్, విశాఖ నుండి ఐదేసి, శ్రీకాకుళం జిల్లా నుండి 7 నామినేషన్లు వేశారు.

"పోలీసులు ఎలాంటి దమనకాండకు పాల్పడలేదు"

రాష్ట్ర ఐ. జి. పి. ప్రకటన

విజయవాడ, మే 22

రైల్వే కార్మికుల సమ్మె సందర్భంగా పోలీసులు ఎలాంటి దమనకాండకు పాల్పడలేదని రాష్ట్ర పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఖుయూసభాంఖాన నేడిక్కడ అన్నారు.

స్థానిక అధికారుల సమయస్ఫూర్తి, సామర్థ్యాలు, సహకరించిన ఉద్యోగుల విశ్వాసాల వల్లనే విజయవాడలో ఎక్కువ మంది రైల్వే కార్మికులు సమ్మెలో పాల్గొనలేదన్నారు.

పోలీస్ స్టేషన్లలో రైల్వే ఉద్యోగులను కొట్టడం, కాలనీలలోకి ప్రవేశించి డ్యూటీ అనుమానాలు కలిగించిందిగా వత్తిడి చేయడం వాస్తవం కాదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, "పూర్తిగా అబద్ధం" అని శ్రీ సలాం ఖాన్ జవాబిచ్చారు.

విజయవాడలో రైల్వే సమ్మె సందర్భంగా వున్న పోలీస్ ఏర్పాట్లను వివరించారు. విజయవాడ ప్రత్యేక పరిస్థితిదృష్ట్యా మహిళా పోలీసుల సంఖ్యను పెంచనున్నట్లు చెప్పారు

(వి. వి.)

లెవెల్ క్రాసింగ్ వద్ద వ్యాన్‌తో రైలు ఢీ

ముగ్గురి మృతి; ముగ్గురికి గాయాలు

జలంధర్, మే 22

అమృతసర్ నుండి వస్తున్న హౌరా మెయిల్ లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రయాణిస్తున్న వ్యాన్‌ను ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు చనిపోయారు.

ఈ ప్రమాదంలో గాయపడినవారిలో ఇద్దరిపరిస్థితి ప్రమాదకరంగావుంది. ప్రమాదం ఇక్కడకు 20 కిలో మీటర్ల దూరంలో గురుదాస్‌పూర్‌ల మధ్య నిన్న రాత్రి జరిగింది.

సంకల్ప ప్రజా సంబంధాల శాఖకు చెందిన వ్యాన్‌లో డ్రామా పార్టీ వెళుతున్నది.

ముఖ్యమంత్రికి మెమోరాండం

హైదరాబాదు, మే 22

రైల్వే సమ్మె సందర్భంగా కాంగ్రెసు శాసనసభ్యులు, ఐ. యన్. టి. యు. సి. నాయకులతో ఏర్పడిన 'పౌర కమిటీ' తరఫున ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు సమర్పించిన మెమోరాండంలో హింసాకాండకు పాల్పడిన ఉద్యోగులపై ఎం నాయకులపై చర్యలు తీసుకోవలసిందని కోరారు.

సమ్మెలో చేరేందుకు సంసిద్ధంగా వున్న కార్మికులను సమ్మెలో చేర్చుకునేందుకు రైల్వే అధికారులు తిరస్కరిస్తున్నారని ఆ మెమోరాండంలో పేర్కొనటం జరిగింది.

మూకుమ్మడి బదిలీలు, బెదిరింపుటంపంటి చర్యలతో అధికారులు పాల్పడుతున్నారని వాటిని తక్షణమే నివారించ చేయాలని ఆ మెమోరాండంలో కోరారు.

మెమోరాండంపై సంతకాలు చేసినవారిలో పార్లమెంట్ సభ్యులు శ్రీ యం. యం. హాషిమ్, రోడామిస్త్రి (యం. యల్. సి) టి. అంజయ్య (యం. యల్. ఎ) నాగం కృష్ణ (యం. యల్. ఎ) మధుసూదనరెడ్డి (యం. యల్. సి) టి. రామ్‌హరి ప్రభృతులు వున్నారు.

దక్షిణ మధ్యరైల్వేలో మరికొన్ని రైళ్ళ పునరుద్ధరణ

దక్షిణ మధ్యరైల్వేలో నేటి 12 ప్యాసింజర్ రైళ్ళను పునరుద్ధరించినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఉద్యోగుల హాజరు, రైళ్ళ రాకపోకలకు సంబంధించి పరిస్థితులు మెరుగుపడినట్లు అధికారులు, ప్రకటించారు.

సమ్మె ఫలప్రదం

ప్రజల సానుభూతి, సహకారం లేకుండా రైల్వే సమ్మె విఫలమైందని పార్లమెంట్ సభ్యులు శ్రీ పి. వెంకటసుబ్బయ్య నేడు కర్నూలులో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తిర్మలగిరి ఉద్యోగుల ఆవేదన

సికింద్రాబాదు ప్రెస్‌ఇంజనీ ప్రాంత సమ్మె చేస్తున్నందుకు మరో 8 గురిని అరెస్టు చేయటంతో మొత్తం అరెస్టుల సంఖ్య 712 కు పెరిగింది.

అంతరంగిక భద్రతాచట్టం క్రింద మిసాలో నేడు మరో ఇద్దరు ఉద్యోగులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

కె. టి. రాజు ప్రకటన

మద్రాసు, మే 22

పెరంబూర్‌లోని దక్షిణ రైల్వే కెరెజి వర్క్‌షాప్‌లో ఒక రైల్వే ఉద్యోగి మరణించడంపై న్యాయవిచారణ జరపించాలని - తమిళనాడు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ కె. టి. రాజు నేడిక్కడ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గోమువారంనాడు ఈ ఉద్యోగి వర్క్‌షాప్‌కు వెళ్ళాడని, మరుసటిరోజు మరణించి వుండగా కనుగొనబడిందని శ్రీ రాజు తెలిపారు.

దేశంలో 100 కిలోల ప్లుటోనియం

న్యూఢిల్లీ, మే 22

అణు ప్రేలుడునకు స్వేచ్ఛగా ఉపయోగించేందుకు భారతదేశంలో ప్రస్తుతం 100 కిలోగ్రాముల ప్లుటోనియం నిల్వ వున్నదని నిపుణుల అంచనాలు తెలియజేస్తున్నాయి.

మొదటి అణు పరీక్షలో ఉపయోగించిన ప్లుటోనియం కెనడా సహాయంతో ఏర్పాటు చేసిన భారత్-కెనడా రియాక్టర్‌నుండి లభించిందని కొన్ని పశ్చిమ దేశాలలో జరుగుతున్న ప్రచారం నిరాధారమైనదని యీ నిపుణులు పేర్కొన్నారు. అంతర్జాతీయ అణుశక్తి సంఘం దర్యాప్తు పరిధిలో లేని మూడు పరిశోధనా రియాక్టర్లు ట్రాంబేవద్దవున్నాయి.

అంతర్జాతీయ సంఘం, అలాగే సహాయ దేశాల అజమాయిషీక్రింద అమెరికా సహాయక తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం, కెనడా సహాయక రాజస్థాన్ అణువిద్యుత్ కేంద్రం, కెనడా-భారత్ రియాక్టర్లుమాత్రమే వున్నాయి.

యురేనియం విచ్ఛేదనవల్ల యీ రియాక్టర్లలో ఉత్పత్తి అయ్యే ప్లుటోనియం ఉత్పత్తి ప్రతిపాదికలో ఆయా దేశాల కంట్రోలు వుంటుంది. ఆప్లుటోనియంను అనుమతించని ప్రయోజనాలకు భారతదేశం ఉపయోగించరాదు.

1974 లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం విదేశాల అజమాయిషీలేని అణు రియాక్టర్లు భారత్ ఇజ్రాయిల్‌లలో మాత్రమే వున్నాయి.

పెట్రోల్ అమ్మకంపై చట్టబద్ధ కంట్రోలు

న్యూఢిల్లీ, మే 21

పెట్రోల్, హైస్పీడ్ డీజిల్ ఆయిల్ రిటైల్ అమ్మకం ధరలపై కంట్రోలు విధించేందుకుప్రభుత్వంతర్వాతయిస్తున్నది.

పెట్రోలు డీలర్లు వసూలు చేస్తున్న సర్వీసు ఛార్జీల లెవీకి వ్యక్తి చెప్పేందుకు యీ కంట్రోలు ఉద్దేశించబడింది.

ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్‌కు తోడుగా డీలర్లు లీటర్ పెట్రోలుకు మూడు నుండి ఐదు పైసల సర్వీసు ఛార్జీని వసూలు చేస్తున్నారు.

రిటైల్ అమ్మకం ధరపై చట్టబద్ధమైన కంట్రోలు విధించే ముందుగా లీటర్ పెట్రోల్‌పై ఒక పైసా, లీటర్ హైస్పీడ్ ఆయిల్‌పై 2 పైసలు పెంచేందుకు ప్రభుత్వం అనుమతిస్తుంది.

కమిషన్ పెంచేందుకు ప్రభుత్వం నిరాకరించటంతో డీలర్లు సర్వీసు ఛార్జీలను వసూలుచేయటం ప్రారంభించారు. ప్రస్తుతం లీటరు పెట్రోలు 4.6 పైసలు హైస్పీడ్ ఆయిల్‌కు 1.8 పైసలు కమిషన్ లభిస్తున్నది.

హెన్రీ కిసింగర్ డమాస్కస్ రాక

డమాస్కస్, మే 22

అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ సిరియా అధ్యక్షునితో చర్చలు జరిపేందుకు జెరూసలెం నుండి యిక్కడకు వచ్చారు.

సిరియా - ఇజ్రాయిల్‌ల మధ్య సైన్యాల ఉపసంహరణపై మౌలిక అంగీకారం కుదిరిందని అయితే కొన్ని విషయాలు రూపొందించవలసి వున్నదని ఇక్కడకు వచ్చే ముందు హెన్రీ కిసింగర్ జెరూసలెంలో ప్రకటించారు.

వారంతంలోగా ఒప్పందం కుదిర్చే వక్సమోసియా నుండి విశ్వాసని ఆయన అన్నారు.

అమెరికా ప్రకటనపై విస్మయం

భారతదేశం ప్రశాంతంగా అణ్వాయుధాలను రూపొందించుకొనే పక్షంలో అణు రక్షణ కల్పించటం జరుగుతుందనే "హామీ"ని అమెరికా రద్దు చేస్తుందని అమెరికా రక్షణమంత్రి చేసిన ప్రకటనపట్ల పరిశీలకులు విస్మయాన్ని ప్రకటిస్తున్నారు.

శనివారంనాడు భారత్ నిర్వహించిన అణు పరీక్షపై వాషింగ్టన్‌లో వ్యాఖ్యానిస్తూ రక్షణ మంత్రి జేమ్స్ షెలేసింగర్ పై విధంగా అన్నారు.

"హామీ" అన్న పదాన్ని ఉపసంహరించి నప్పుడు రక్షణ మంత్రి దేనినిగురించి మాట్లాడుతున్నారో అర్థం కావటంలేదని పరిశీలకులు చెపుతున్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిషేధ ఒప్పందానికి సంబంధించి 1968 జూన్‌లో భద్రతా సంఘంలో అమెరికా చేసిన ప్రకటనను రక్షణ మంత్రి ప్రస్తావించి వుండవచ్చునని భావిస్తున్నారు.

హరిజన హాస్టలుకు ప్రారంభోత్సవం

పెద్దాపురం, మే 21

పెద్దాపురంలో శ్రీమతి గోలి వెల్లాయమ్మ హరిజన హాస్టలును ఈనెల 16 న శాసన మండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు.

అవుటర్ హార్బర్ వర్కర్లపై లాఠీచార్జి

సన్యాసిరావు, గురుమూర్తి ప్రభృతులకు గాయాలు

విశాఖపట్నం, మే 23

సమ్మె చేస్తున్న అవుటర్ హార్బర్ ప్రాజెక్టు కార్మికులు హిందుస్థాన్ షిప్‌యార్డ్ గేటువద్ద సభ జరుపుతుండగా నిన్న సాయంత్రం పోలీసులు అమానుషంగా లాఠీచార్జి జరిపారు.

లాఠీచార్జిలో శాసనసభ్యులు, శ్రీ పి. సన్యాసిరావు, విశాఖపట్నం నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి, ట్రేడ్ యూనియన్ కార్యకర్త శ్రీ మహమ్మద్ యిస్మాయిల్ మొదలు చాలామంది కార్మికులు గాయపడ్డారు.

నాయకులు లాఠీ దెబ్బలకు గురగుటట్లు మల్కాపురం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ క్రూరంగా వ్యవహరించారు.

ఈ ప్రాజెక్టులో దాదాపు మూడువేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కేంద్ర మంత్రులవద్ద పలుకుబడిగల కాంట్రాక్టరు కన్‌స్ట్రక్షన్ ప్రైవేటుకంపెనీ యీ ప్రాజెక్టు పనిని నిర్వహిస్తున్నది. 1972 సంవత్సరపు బోనసు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఈనెల 11 నుండి సమ్మె చేస్తున్నారు. యీ బోనస్ 1973 సెప్టెంబరులోనే చెల్లించవలసివుంది. గత ఒప్పందం ప్రకారం 1971 సంవత్సరపు బోనసును అర్హులైనవారికి చాలామందికి చెల్లించలేదు. యూనియన్ అడిగిన బేరసారాలపై, ప్రభుత్వ కార్మిక శాఖపై మేనేజిమెంటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తిరిగి సమ్మె వారికి గత సర్వీసులను లెక్కలోకి తీసుకోకుండా చేస్తున్నది.

వేతనాలు పెరిగిపోయాయని నాటకం ఆడుతూ మేనేజిమెంటు ఈ సమ్మెకంటే ముందు కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి అదనంగా పొందింది. కాని వాస్తవంగా పేరుకు మాత్రం పెంచింది. అదనంగా హెచ్చింపు కొద్దిమంది కార్మికులకే జరిగింది.

ఈ సమస్యలన్నీ పరిష్కరించనందువల్ల కార్మికులు గత్యంతరం లేక సమ్మెకు దిగవలసి వచ్చింది.

నిరసన సభకు శ్రీ పి. సన్యాసిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యం. వి. భద్రం ఉపన్యసించారు.

పోలీసులు కార్మికుల యిండ్లలోకి దూరి బలవంతంగా దాడిచేసి పనిలోకి తీసుకెళ్తున్నారని, మేనేజిమెంటు అనుసరిస్తున్న ఈ వైఖరిని శ్రీ యం. వి. భద్రం ఖండించారు.

కొలంబోలో పత్రికల ప్రదర్శనపై లాఠీచార్జి

కొలంబో, మే 23

ప్రభుత్వ విధానాన్ని ధిక్కరించే సత్యాగ్రహం జరిపేందుకు వచ్చిన ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి జరిపిన ఫలితంగా 10 మంది గాయపడ్డారు.

ప్రతిపక్ష యునైటెడ్ నేషనల్ పార్టీ, తమిళ యునైటెడ్ ఫ్రంట్ ఇండిపెండెంట్ స్క్వేర్‌లో రెండు గంటల పాటు ఏర్పాటు చేసిన నిరసన ప్రదర్శనకు ప్రభుత్వం కొన్ని ప్రాథమిక హక్కులను అణచివేసినందుకు నిరసనగా యీ ప్రదర్శనను జరిపాయి అని ఆ పార్టీలు కోరాయి.

శ్రీలంక రిపబ్లిక్ రెండవ వార్షికోత్సవాన్ని సంతాప దినంగా పాటించాలని ఆ పార్టీలు కోరాయి.

అయితే రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఎక్కడ ప్రశాంతంగా జరుగుతుండగానే ప్రతిష్టాత్మకంగా జరిగింది.

ప్రధానమంత్రితో పారిశ్రామిక వేత్తల భేటీ

న్యూఢిల్లీ, మే 23

భారత వాణిజ్య పారిశ్రామిక మండళ్ళ సమాఖ్య ప్రతినిధివర్గం యీ రోజు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ఆర్థిక పరిస్థితిపై చర్చించింది.

ఈ సమాఖ్య ప్రతినిధివర్గానికి సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. బిర్లా నాయకత్వం వహించారు. అనేక రాష్ట్రాల్లో పరిశ్రమలు ఎదుర్కొంటున్న యిబ్బందులను ప్రధానికి వివరించారు.

పరిశ్రమలకు సరఫరా చేయబడే విద్యుత్ కోతల వల్ల పరిశ్రమలు దెబ్బతింటున్నాయని, పరిశ్రమలకు సరఫరా కావలసిన ముడి సరుకుల కొరత, సిమెంట్ ఉక్కు వంటి ముఖ్య వస్తువులపై ధరల నియంత్రణల వల్ల కూడా ఉత్పత్తి తగ్గుతున్నదని వారు తెలిపారు.

కేంద్రం నుంచి పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై సత్వరం చర్యలు తీసుకోవాలని కోరారు.

స్టీమ్ బాయిలర్ ప్రమాదంలో ఒకరి మృతి: 4 రికి గాయాలు

కడప, మే 22

నిన్నటిరోజున నందలూరు రైల్వే స్టేషనులో రైల్వే బాయిలర్‌ను మరమ్మతు చేస్తుండగా శ్రీ సంగయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. ఆర్. సిద్ధయ్య (48) ఎస్. భాషర (15), అనే మరో యిద్దరు బాయిలర్ మేకర్లు తోట సుబ్బయ్య (45) అనే హెల్పరు, ఎస్. ఒషీద్ (40) అనే రోజు కూలీలకు యీ సందర్భంగా గాయాలు కలిగింది.

దాడులు వున్న ఒక వస్తువు లోకి బలి వున్న కారణంగా, ఆ పని జరుగుతున్నట్టే యీ ప్రమాదం జరిగింది.

కడప హెడ్ క్వార్టర్స్ అధికారులు తెలిపిన ప్రమాదవార్తను బట్టి, ఒక్క కొలిన వారిలో యిద్దరి పరిస్థితి విషమంగా వుంది.

ఇది కేవలం ప్రమాదం మాత్రమేనని. రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని కడప పోలీసు సూపరింటెండెంటు చెప్పారు.

బీహార్ లెజిస్లేటర్లకు శ్రీ దీక్షిత్ సలహా

న్యూఢిల్లీ, మే 22

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్‌ను పదవినుండి తొలగించటాన్ని ప్రస్తుతానికి కాంగ్రెస్ అధిష్టానవర్గం అంగీకరించేవిలేదని హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్లకు తెలిపారు.

లెజిస్లేటర్లతో చర్చలు జరిపిన శ్రీ దీక్షిత్ రాజకీయ పరిస్థితిపై వారి అభిప్రాయాలను గఫూర్‌పై విద్యార్థులను ఉన్నారు. లెజిస్లేటర్లలో సభ్యులు మంత్రులు కూడా వున్నారు ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనటంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని లెజిస్లేటర్లు చెప్పారు. శాసనసభ రద్దుకై కొన్ని పార్టీలు చేస్తున్న ఆందోళనను శ్రీ గఫూర్ నాయకత్వాన ఎదుర్కొనటం కష్టమని వారు అన్నారు.

ప్రస్తుత దశలో నాయకత్వంలో మార్పు అవసరమని, వాయకత్వమార్పు మంచిదికాదని శ్రీ దీక్షిత్ వారితో చెప్పారు.

గఫూర్ తొలగింపును పట్టుబట్ట వద్దని వారిని శ్రీ దీక్షిత్ కోరారు.

అధిష్ఠానవర్గం ఆదేశాలకు కట్టుబడి వుంటామని, అయితే నాయకత్వంలోమార్పు ప్రస్తుత పరిస్థితిని వారి ఎదుర్కొనేందుకు దోహదం చేస్తుందని లెజిస్లేటర్లు అన్నారు.

షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు ఉచిత విద్యా సౌకర్యాలు

హైదరాబాద్, మే 22

షెడ్యూల్డు తరగతులకు చెందిన విద్యార్థులకు కాలేజీ స్థాయి వరకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

ఈ విషయాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ టి. శివశంకర్ పార్టీ ఎంపీ ఎల్. ఎస్. కార్యదర్శుల సమావేశంలో నిన్న తెలియజేశారు.

షెడ్యూల్డు కులాలకు ఇండ్ల స్థలాలను కల్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రు. 10 కోట్లు కేటాయించనున్నారు. కొత్త పథకాలను కల్పించటంతోపాటు సాంఘిక సంక్షేమ అభివృద్ధికి కొత్తగా ఏర్పడిన షెడ్యూల్డు కులాల ఫైనాన్స్ కార్పొరేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ పథకాల యిబ్బందులను యీ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

షెడ్యూల్డు కులాల సంఘాల సమ్మేళనంలో ఎన్నుకోబడిన ఎ. పి. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. కోటయ్య సహకారం వ్యక్తం చేశారు. ఈ పథకాలు "స్వార్థ ప్రయోజనాలకై" పెట్టడం జరుగుతున్నదన్నారు ఈ సభకు వేణ్ణెన్న శ్రీ కోటయ్య ఏర్పాటు చేశారు.

ఆహార సంస్థ నిర్వహణ వ్యయం తగ్గింపుపై సూచనలు

న్యూఢిల్లీ, మే 23

భారత ఆహార సంస్థకు చెందిన నాలుగు విభాగాలలో నిర్వహణ వ్యయాన్ని గణనీయంగా తగ్గించేందుకు పరిశోధనలు జరుపుతున్నాయని నిర్వహణ వ్యయాన్ని తగ్గించటానికి ప్రయత్నాలు చేయాలని ఆ సంస్థ కమిటీ సూచించింది.

భారత ఆహార సంస్థ నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు సూచనలు చేయటానికి గత సంవత్సరం ఈ కమిటీని నియమించారు.

కమిటీ తన నివేదికను ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది రవాణా వ్యయం, నిల్వ, రవాణాలలో నష్టం, కేంద్ర ప్రభుత్వం, స్టేట్ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలపై వడ్డీలు, ఎస్టాబ్లిష్ మెంటు సంబంధిత ప్రధాన వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశాలున్నాయని కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఆహార ధాన్యాల యిన్స్పెక్టర్ శ్రీ ఎన్. ఆర్. ప్రకాశ్ కమిటీ అధ్యక్షులుగా వుండగా ఆహార సంస్థ ప్రతినిధులు సభ్యులుగా వున్నారు.

ప్రతినిధివర్గంలో భరత్‌రామ్, హరిష్ మహీంద్ర, కె. యస్. మోదీ, కె. ఎ. గోయెంకా, అయిడాపాటిల, వి. ఎ. మరి వాలా, బిర్లా ప్రభృతులు వున్నారు.

రైల్వే బోర్డు, బొంబాయి పోలీసుల మధ్య వైరుధ్యం

న్యూఢిల్లీ, మే 23

కొంతమంది "ఆదేశ" కార్మికులను అపహరించి కల్యాణ్ సమీపములో అన్న దట్టమైన అడవులలోని రహస్య ప్రదేశంలో దాచివేశారని రైల్వే అధికారులు చేసిన ప్రకటనపై నేడు రైల్వేబోర్డు, బొంబాయి పోలీసుల మధ్య వైరుధ్యం వచ్చింది.

ఎరెల్, బైకుల్లా, మాతుంగా, పర్లాం లోని వారు వర్క్‌షాపులకు చెందిన కార్మికులు కొందరు పనులలో చేరదానికి సిద్ధం కాగా వారిని ఎత్తుకువెళ్ళి అడవులలో దాచివేశారని రైల్వే అధికార వర్గాలు నిన్న ప్రకటించాయి. ఆ ఘటనలనుంచి తప్పించుకొని బయటపడిన కార్మికుడుచెప్పిన కథ ఆధారంగా రైల్వే అధికారులు పై ప్రకటన చేశారు. అడవులలో రాష్ట్ర ప్రభుత్వం గాలింపు చర్యలు జరుపుతున్నదని కూడా చెప్పారు.

ఈ వార్తవిషయమై బొంబాయి పోలీసు ప్రతినిధిని అడుగగా తమకు విషయమేమిటో తెలియదని అన్నారు.

శ్రీ డాంగేపై శ్రీ చవాన్ ఆరోపణలు

ఉజ్జయిని, మే 23

జాతీయ సమన్వయ కమిటీలో వుండి అధికారపార్టీ ఏజంటుగా వ్యవహరిస్తూ రైల్వే కార్మికుల పోరాటాన్ని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఎ. డాంగే బలహీనపరుస్తున్నారని జాతీయ రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు, జనసంఘం పార్లమెంటుసభ్యులు శ్రీ కచవాయ్ నేడు ఆరోపించారు.

దేశవ్యాప్తంగా 70 శాతం కార్మికులు సమ్మెలో ఉన్నారని ఆయన చెప్పారు

రైల్వే రక్షకదళ పోలీసు అరెస్టు

జలంధర్, మే 23

స్టేషన్‌లో విధుల వున్న రైల్వే రక్షకదళ సిబ్బందిని త్రిప్పిపంపి రైల్వే రక్షకదళ పోలీసును మంగళవారంనాడు అరెస్టు చేశారు. అతని విధులలో ఉండి ఇలాంటి 12 నేరాలు చేశారు.

బోను వ్యాపారి నిర్బంధం

హైదరాబాదు, మే 23

ఆహార ధాన్యాల టోకు వ్యాపారి తారాచంద్ రాఠిని నేడు అంతరంగిక భద్రతా చట్టంక్రింద నిర్బంధించారు.

పన్ను ఎగవేత, దొంగ రవాణా చేస్తున్నందుకు అతన్ని ఇటీవలనే పోలీసులు అరెస్టు చేసింది.

రు. 162 కోట్ల అణు ప్రయోగం

లండన్, మే 22

భారతదేశం యిటీవల జరిపిన అణు ప్రయోగంతో ప్రపంచంలో అణు పరీక్షను సాధించిన రాజ్యాల్లో ఆరవ స్థానాన్ని ఆక్రమించిందని, అందుకుగాను అది రు. 162 కోట్లు ఖర్చుపెట్టిందని 1947 లో స్వాతంత్ర్యాన్ని పొందిన నాటినుండిసెంతకాయయంగా జరిపిన పరిశోధనా కృషి ఫలితమే యీ విజయమని యిక్కడి కొన్ని వర్గాలు పేర్కొన్నాయి.

ఈ ప్రయోగక్రమంలో ఒక్క పైసా విలువైన విదేశీ సహాయం కూడా లేకపోవటాన్ని యీ వర్గాలు విశేషించి పేర్కొన్నాయి.

ఈ అయా పరిణామాలు శాంతి దేశంలో సాంకేతిక వృద్ధి వాన్ని త్వరితం చేయటానికి తోడ్పడతాయని భారత ఉద్యోగి ఒకరు అన్నారు.

నూరుల్ హసన్ మద్రాసు రాక

మద్రాసు, మే 23

నాయుటలో జాతీయోత్సవాలు ప్రారంభించేందుకు కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ నిన్న ఇక్కడికి వచ్చారు.

వాణిజ్యశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. సి. జార్జి కూడా ఆయనతో కలిసి వచ్చారు. మద్రాసు యూనివర్సిటీ స్నాతకోత్సవ సందర్భంగా రేపు ఆయన ఉపన్యాసం చేస్తున్నారు.

అగ్ని బాధితులకు భోజన ఏర్పాట్లు

విజయవాడ, మే 23

నిన్నటి అగ్నిప్రమాదంలో నిర్వాసితులైన 85 కుటుంబాలవారికి ఈ రోజు మధ్యాహ్న భోజనం సరఫరా చేసిన కాంగ్రెస్ పక్షాన శ్రీ కోగంటి వేంకటేశ్వరరావు, శ్రీ నందమూరి మరియు మిత్రులు భోజన ఏర్పాట్లు చేశారు.

ఇళ్లు కూలి 21 మంది మృతి

సోఫియా (బల్గేరియా) మే 23

గత సాయంత్రం యిక్కడ ఒక యిల్లు కూలిపోవటంతో 21 మంది మృతి చెందారు. 40 మంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు.

నిన్న ఒక వివాహ విందువారికి చెందిన యిల్లు, నిన్న సాయంత్రం గాలి దుమారం సందర్భంగా ఇల్లు కూలింది.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు.

పత్రికా విలేకరులకు ఇళ్ళ స్థలాలు

విజయవాడ, మే 23

స్థానిక పత్రికా విలేకరులకు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ నేటి సాయంత్రం యిళ్ళ స్థలాలను అందచేశారు.

సహాయ కాలనీలో యీ స్థలాలు యివ్వబడ్డాయి ఈ సందర్భంగా జరిగిన సభకు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. జె. దొర అధ్యక్షత వహించారు. సబ్ కలెక్టరు శ్రీ బెనర్జీ, మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ జి. సి. రావు, తహసీల్దారు శ్రీ వి. వెంకటేశ్వరరావు డి. యస్. పి. శ్రీ మునీశ్వర్ ప్రభృతులు యీ సభకు హాజరయ్యారు.

విదేశీ వాణిజ్య విస్తరణకు చైనా కృషి

పెకింగ్, మే 21

విదేశీ వాణిజ్య విస్తరణకు చైనా తీవ్రంగా కృషి చేస్తున్నట్లు అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. గత సంవత్సరం చైనా విదేశీ వాణిజ్యం 800 కోట్ల డాలర్ల మేరకు వుందని ఈ వర్గాలు తెలియజేశాయి.

1980 నాటికి చైనా విదేశీ వాణిజ్యం 1400 కోట్ల డాలర్లకు చేరుకోవచ్చునని నిపుణులు భావిస్తున్నారు.

ఆసియా జలాలలో ప్రధాన పాత్రను నిర్వహించటానికి పెద్దపెద్ద నౌకలను నిర్మించే కార్యక్రమాన్ని చైనా రూపొందించి నట్లు ఈ వర్గాల కథనం.

పోర్చుగల్‌తో వేతన స్థిరీకరణ విధానానికి వ్యతిరేకత

లిస్బన్, మే 23

ధరలు, వేతనాల స్థిరీకరణకై పోర్చుగల్ ప్రభుత్వం యీ విధానాన్ని కొన్ని వామపక్షాలు తీవ్ర నిరసన తెలిపాయి.

వేతనాల గనక స్థిరీకరిస్తే విధాన ప్రకటనలు జంపాలని "సోషలిస్టు లెఫ్ట్ మూవ్‌మెంట్" కార్మికులను పిలుపునిచ్చింది.

ప్రధాని పాముకార్లోస్ నిన్న మంత్రివర్గ సభ్యులను కలుసుకుని ఆర్థిక స్థితిపై చర్చించారు. అనేకచోట్ల కార్మికులు సమ్మె చేస్తున్నారు. దేశమంతటా నెలకు 240 డాలర్ల కనీసవేతనానికై డిమాండ్ చేస్తున్నారు.

లండన్ చర్చలు

"గినీబిసావ్, కేప్ వర్దిదీవుల విముక్తి పోరాట ఆఫ్రికన్ పార్టీ (పి. ఎ. ఐ. జి. సి) తో లండన్‌లో 25 న జరిగిన చర్చలు జరపబోయే చర్చలు "కాల్పుల విరమణ, స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యానికి" ఉద్దేశించబడ్డాయని విదేశాంగ మంత్రి సూరియోసోర్స్ చెప్పారు.

"జియాన్ ఆఫ్రిక్" పత్రికకు ఆయన ఇంటర్వ్యూ యిచ్చారు. లండన్ చర్చలు గినీబిసావ్ సమస్యలకే పరిమితం కావాలన్న అంశాన్ని పి. ఎ. ఐ. జి. సి. అంగీకరించిందన్నారు. "స్వాతంత్ర్య క్రమాన్ని త్వరితం చేసేందుకు ప్రతి స్వాతంత్ర్యోద్యమ సంస్థతోను ప్రత్యక్ష చర్చలు జరపాలి. ఎందుకంటే (ఆయా వలసదేశాల్లో) పరిస్థితులు విభిన్నంగా ఉన్నాయి" అన్నారు.

తణుకు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

గ్రామపంచాయతీ కార్యాలయం, తణుకు

రి. క. నెం 728/74-ఎ. 5 తేదీ 20-5-1974

ది. 3. 6. 74 తేదీ సోమవారం మధ్యాహ్నం గం. 4.00లు వరకు గ్రామ పంచాయతీ కార్యాలయమువద్ద సదరు పంచాయతీ స్పెషల్ ఆఫీసరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని ఈ క్రింది సుదహరించబడిన అంశములకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 4.30 నిముషములకు హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	వివరము	ధరావత్తు సొమ్ము
1.	ప్రజారోగ్య సంబంధ ఫారములు ప్రింటుచేసి సప్లయి చేయుట	రూ. 10.00
2.	1974 - 75 సంవత్సరమునకు తణుకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు మరియు, పై ట్రెయిలర్లకు, టైర్లు, ట్యూబులు సప్లయి చేయుట	100.00

(సం.) కె. లక్ష్మీపతి రావు,

స్పెషల్ ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ పుదహరించబడిన మార్గములలో పాలసేకరణ కేంద్రము మరియు/పాలు అమ్మ కేంద్రములకు పాలను రవాణా చేయుటకు సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	మార్గము	రాను పోను దూరము ఒక ట్రిప్పుకు సుమారు కి. మీ.
1)	విజయవాడ - తెనాలి	102.6 కి. మీ.
2)	విజయవాడ - ఏలూరు	142.6 కి. మీ.
3)	జువ్వలపాలెం - మచిలీపట్నం - ఆకివీడు - భీమవరం - చిల్లింగు సెంటరు	75.3 కి. మీ.
4)	పుల్లడిగుంట - ప్రత్తిపాడు - రేటూరు	88 కి. మీ.

టెండరు ఫారములు, షెడ్యూలు జనరల్ మేనేజరు, సంయుక్త పాల సరఫరా పథకము విజయవాడవారి ఆఫీసులో రూ. 1.10 (అక్షరాల ఒకరూపాయి పదిపైసలు) పైకము మాత్రము) చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు పూర్తిచేసికొనుటకు వీలులేదు. మరియు దాఖలుచేయు టెండర్లతో సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు టెండరు ఫారములతో (1) రూ 1000/- అక్షరాల వెయ్యిరూపాయలు మాత్రము, జనరల్ మేనేజరు, పాలపొడి కర్మాగారము, విజయవాడవారి పేరుతో విజయవాడ బ్యాంకులో చెల్లించిన చెల్లు డిమాండు డ్రాఫ్టు (2) వాల్యూషన్ సర్టిఫికేటు, (3) ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటును జతపరచవలెను.

టెండర్లను ఎట్టి కారణములు తెలుపకయే రద్దు చేయుటకుగాని, అమ్ము గడువును. అందుకొను గడువును, తెరచుటకు నిర్ణయించిన గడువులనుగాని, మరల పేపరులందు ప్రకటింపకయే పొడిగించుటకు జనరల్ మేనేజరుగారికు సర్వహక్కులు కలిగియున్నారు.

1. టెండరుఫారములు అమ్ము గడువు తేదీ 3-6-74 సా. 4 గం.ల వరకు
2. సీలువేసిన టెండర్లు అందుకొను గడువు తేదీ 4-6-74 సా. 3.30 వరకు
3. టెండరు తెరచుటకు గడువు తేదీ 4-6-74 సా. 4.00 ల వరకు

జనరల్ మేనేజరు,

పాలపొడి కర్మాగారము: విజయవాడ.

కేంద్ర స్థాయిలో విద్యుత్ సంస్థ ప్రభుత్వ నిర్ణయం

చండీగఢ్, మే 21

విద్యుత్ విషయాల నిర్వహణకుగాను కేంద్ర విద్యుత్ సంస్థను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత నీటి కాలువుంది విద్యుత్ శాఖను విడగొట్టడం జరుగుతుందని ఇరిగేషన్, విద్యుత్ మంత్రి శ్రీ పంత్ తెలిపారు.

కేంద్ర విద్యుత్ సంస్థ (సెంట్రల్ ఎలెక్ట్రికల్ అథారిటీ) విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన జాతీయ విధానాన్ని రూపొందిస్తుంది.

ఈ విషయమై తానిప్పుడు రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నానని ఆయన చెప్పారు.

ప్రశస్తంగా పనిచేయటానికి ప్రథమ స్థానం పొందినది ఎన్నుకొండి

టెక్స్‌మో



TEXMO

మోటార్ పంపుసెట్లు మోనోబ్లాక్ సెట్లు

టెక్స్‌మో ఇండస్ట్రీస్

జ్ఞానాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు-641029

బ్రాంచీలు: 4-3-120, హిల్‌స్ట్రీట్, సికింద్రాబాద్-500003. పార్కురోడ్, విజయవాడ-520001.

VSKGCO.71.607 TEL

లేఖలు

కులసంఘాలను ట్రేడ్‌యూనియన్ సంఘాలుగా మార్చాలి

మహాశయా,

భారత దేశ స్వాతంత్ర్యానంతరం కుల సంఘాలు, వృత్తి సంఘాలు ఎన్నో ఏర్పడ్డాయి.

ఈ సంఘాల నాటి నాయకులు తమకు సహాయం చేయవలసిందిగా ప్రభుత్వమునకు విరివిగా విజ్ఞాపనలు చేశారు. రాని ఫలితం శూన్యం.

1972 ఎన్నికల దరిమిలా కాంగ్రెసు వారికి ఈ సంఘాల నాయకులు అవసరమయ్యారు. ఈ సంఘాల నాయకులు కాంగ్రెస్‌వారి కిందుకొచ్చి వీరి ప్రాపకం వారికి, వారి ప్రాపకం వీరికి ఉభయతారకంగా ఎన్నికల ఉపయోగార్థం ఉన్నది. వీరిలో సంఘసేవ చేయాలనే వారికన్నా సంఘాన్ని తమ స్వార్థానికి ఉపయోగించుకున్నవారు ఎక్కువమంది వున్నారు.

తత్ఫలితంగా పోస్టులు(?), పర్మిట్లు, లైసెన్సులు, కోటాలు, అప్పులు, సబ్సిడీలు దక్కాయి. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో వెనుకబడిన తరగతులు, బలహీనవర్గాలు కూడా పాల్గొనవలసిందిగా ప్రేరణ జరిగింది. ఇది వేరే ఏజాతీకాన్ని తీర్చుటకే ఉపయోగపడింది. ఈ సంఘాలు ఇక ఏ మాత్రం కాంగ్రెస్ నాయకుల చేతి పాచికలు కారాదు.

లేనిచో కాంగ్రెసు స్వరూపం గ్రహించిన పేద ప్రజానీకం, శ్రేయంకోరే ప్రగతి కాముకులు యీ సంఘాలన్నింటిని ట్రేడ్ యూనియన్ సంఘాలుగా సంఘటిత పరచవలయునని కోరుకొనుట, ఆ మనస్తత్వాన్ని అలవరుచుటకు కృషి చేయుట సముచితము. ఇవి జరిగినదే సాంఘిక ఆర్థిక న్యాయము యీ దేశములో కలుగ నేరదు.

దోపిడీ రహిత సమాజ స్థాపనకొరకు యీ సంఘాలను ఐక్యమును పెంపొందించుటకు కృషి చేయవలసిన అవసరమున్నది. సాంఘిక ఆర్థిక న్యాయము వర్గరహిత పోషణను సమాజములోనే సాధ్యము. అందుకు ఆ వ్యవస్థకొరకు అందరము కృషి చేయవలసిన అవసరమున్నది. ప్రస్తుతమున్న పదవులకు ప్రాకులాడే దాస్య మనస్తత్వాలుగల వారిని ఈ సంఘాలు దూరంగా వుంచాలి.

ఇట్లు
కొండ్రాతి కృష్ణమూర్తి (బి. ఎ.)
పొనుగులూరు, గుంటూరుజిల్లా.

రైల్వే సమ్మెపట్ల బాధ్యతారహితవైఖరి

మహాశయా,

రైల్వే సిబ్బంది వేతనం పెంచితే రైల్వే ఛార్జీలు కూడా పెంచవలసి వస్తుందని, రైల్వే సమ్మెపట్ల ప్రజల సానుభూతి లేకుండా చేయటానికి ప్రభుత్వం, కాంగ్రెసు వాదులు పూనుకుంటున్నారు. కాని ఈ వాదన అసమంజసంగానూ, హాస్యాస్పదంగానూ కనిపిస్తోంది. రైల్వేలలో జరుగుతున్న దుబారాను అరికట్టి గుత్త సంస్థలకు ఇస్తున్న రాయితీలను రద్దుచేస్తే రైల్వే సిబ్బంది కోర్కెలను అంగీకరించటానికి అవసరమైన డబ్బు లభిస్తుంది. ఇక పరిశీలించాల్సిన మరో అంశం.

నానాటికి ఉద్యోగుల జీతాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచటంలేదు. ఉపాధ్యాయుల జీతాలు పెరిగినప్పుడల్లా విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులను విద్యాసంస్థలు పెంచటంలేదు. ఉద్యోగుల జీతాలను పెంచినప్పుడు పాలసీదారులు చెల్లించవలసిన ప్రీమియంను ఆ సంస్థ పెంచటంలేదు. తంతితపాలాఉద్యోగుల జీతాలు పెరిగిన ప్రతిసారి ఆ శాఖవారు పోస్టు, కవర్ల ధరలు, టెలిగ్రామ్ ఛార్జీలను పెంచటంలేదు. కాని రైల్వే ఉద్యోగుల జీతాలు పెంచమని, బోనస్ ఇమ్మని న్యాయంగా అడిగితే మాత్రం ప్రయాణీకుల ఛార్జీలు, సరుకుల రవాణాఛార్జీలు పెంచాల్సి వస్తుందని రైల్వేమంత్రి చెప్పటం బాధ్యతారహితంగా ప్రవర్తించటంతప్ప సమస్యకు పరిష్కారం కాదు.

ఇక కాంగ్రెస్‌వాదులు రైల్వే సమ్మెకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించటంలో ప్రజల విలువైన కాలాన్ని వృధా చేసేకంటే, ఈ నల్లధనాన్ని తొలగించటానికి ఏకొద్దిపాటి ప్రయత్నం చేసినా వారు అభినందనీయులే! అసలు ఈ కాంగ్రెసు కార్యకర్తలు దేశంలోని అవినీతికి, అంతగొంతతనానికి, అధికధరలకూ, అక్రమనిల్వ..., పన్నుల ఎగవేతకూ, అక్రమ రవాణాకు, నల్లబజారు వ్యాపారానికి వ్యతిరేకంగా పోరాటం సాగించినట్లయితే ఈనాడు దేశంలో ఈ ఆర్థిక సంక్షోభం, దుర్భరమైన ధరలు వుండేవి కావు. ప్రభుత్వంలోని పెద్దలు ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులను నిందించటం, తమ అసమర్థత వలన కలిగే దుష్ఫలితాలకు అభివృద్ధి నిరోధక శక్తులను బాధ్యులను చెయ్యటంవంటి చిన్న పిల్లల మనస్తత్వాన్ని విడనాడినట్లయితే ఈ దేశానికి భవితవ్యం వుంది.

కార్మిక నాయకుడిగా పేరుగాంచిన శ్రీ వి. వి. గిరి మనకు రాష్ట్రపతిగావున్న ఈ తరుణంలో కూడా రైల్వే ఉద్యోగుల సమస్యలకు ఒక పరిష్కారం ఎన్నుకోకపోవటం ఈ దేశంలోని కార్మికవర్గం చేసుకున్న దురదృష్టంగా భావించవలసి వస్తోంది. ఇప్పటికైనా రాష్ట్రపతి జోక్యం చేసుకొని రైల్వే ఉద్యోగుల సమ్మె పరిష్కారమునకు తోడ్పడవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు
పి. డి. వి. రామచంద్రుడు,
కార్యదర్శి మరియు సభ్యులు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టాఫ్ యూనియన్,
ఆంధ్రప్రదేశ్, యూనిట్:
అమలాపురం.

బస్సుస్టాండు మార్పు: ప్రయాణీకుల ఇబ్బందులు

మహాశయా,

అనేక సంవత్సరాలనుండి గన్నవరంలో బస్సుస్టాండు తాలూకా కచ్చేరికి ఎదురుగా వుంటూవచ్చింది. తాలూకాఆఫీసుకు, సబ్ ట్రెజరీ(?) కోర్టుకు, ఇతర అవసరాల కోసం వచ్చేవారికి అందుబాటులో వుంది. ప్రయాణీకుల ఎండకు, వర్షానికి తలదాచుకోడానికి చెట్లు, ఇళ్ళు వున్నాయి. పెద్దహోటళ్ళుఅన్నీ అక్కడే వున్నాయి. అంతేకాక యింత సౌకర్యంగావున్న బస్సుస్టాండును అనూహ్యంగా మొదట ఏలూరురోడ్డు మీద వున్న గాంధీ విగ్రహం వద్దకు మార్చి, మరునాడు తిరిగి కన్నమెంటు ఆస్పత్రికి ఎదురుగా ఏలూరు రోడ్డుకు మార్చారు. ఈ కొత్తగా మార్చిన చోట ప్రయాణీకులు తలదాచుకోవడానికి ఎలాంటి వసతిలేదు మంచినీళ్ళు దొరకవు. ప్రయాణీకులు పడుతున్న ఇబ్బంది చెప్పనలవి కాదు.

ఒకవేళ మార్చవలసి వస్తే, అక్కడ తగిన ఏర్పాట్లు, సౌకర్యములు కలుగచేసి మార్చవలసి వుండును. గన్నవరంలో ప్రత్యేకంగా స్థలం తీసికొని బస్సుస్టాండు నెలకొల్పదలిస్తే దానికి అనుసరించవలసిన పద్ధతి యిదికాదు. వెంటనే యీ వింత చర్యను విరమించి, తిరిగి బస్సుస్టాండును తాలూకా కచ్చేరి ముందుకు తీసుకురావాలని కోరుతున్నాము.

ఇట్లు
గొంది వెంకటేశ్వరరావు,
గన్నవరం.

సభలు-సమావేశాలు

బందరు ప్రాంతీయ విద్యాసభ మే 24 వ తేదీ సాయంత్రం గం॥ 5-30 లకు బందరు టౌన్‌హాలులో జరుగుతుంది.

విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సభకు డా॥ కె వెంకటరామశాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ కె సత్యనారాయణ (డి. ఇ. ఓ.) సభను ప్రారంభిస్తారు.

భారతదేశంలో ఇంకా బాల్య వివాహాలు

న్యూఢిల్లీ, మే 21

బాల్య వివాహాల నిషేధానికి చట్టాలు చేసినా భారతదేశంలో ఇంకా అవి పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆహార వ్యవసాయ సంస్థ అంతర్జాతీయ కార్యక్రమాల మానవత్రశ్న ప్రకటించింది.

భారతదేశంలో జనాభాలెక్కలు కూడా తెలిపింది.

10-14 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలికలలో పదింట ఒకరును: 15-19 సంవత్సరాల వయస్సుగల యువతులలో 60 శాతం మంది పెండ్లి చేసుకున్నారని ప్రస్తుతం సగటు వివాహ వయస్సు 15-16 సంవత్సరాల మధ్య వున్నదని తెలిపింది.

వ్యవసాయ కార్మికుల వేతన దిన పోరాటం శ్రీమతి సరళాదేవి పిలుపు

హైదరాబాద్, మే 22

జూన్ 1 వ తేదీన వ్యవసాయ కార్మికుల వేతన పోరాట దినాన్ని జయప్రదం చేయాలని ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గజ్జెల సరళాదేవి ఒక ప్రకటనలో మహిళా సంఘాలకు పిలుపు ఇచ్చారు.

ఆ ప్రకటనలో యిలా వుంది: దేశంలో ఇటీవల జరిగిన భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ మహాసభ జూన్ 1 వ తేదీని దేశవ్యాపిత పోరాట దినాన్ని జరుపవలసిందిగా పిలుపునిచ్చింది. అట్టడుగున పడివున్న వ్యవసాయకార్మికవర్గం కనీస వేతనం లేక, పని గ్యారంటీ లేక, సమాన పనికి సమానవేతనం లేక నానా యాతనలు పడుతున్నది. అందులో వ్యవసాయ కార్మిక మహిళలు యింకా వెనుకబడి వున్నారు.

అందువలన మహిళా సమాఖ్యలో సభ్యులుగా వున్న వ్యవసాయ కార్మిక మహిళలు, వ్యవసాయ కార్మిక సంఘాలకు తోడ్పాటుగా మహిళా సంఘాలు ఈ పోరాట దినాన్ని నిర్వర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

తమిళ చలనచిత్ర పరిశ్రమకు నష్టం

మద్రాసు, మే 22

దాదాపు 50 వేల మందికి ఉద్యోగ భృతి కల్పించిన తమిళనాడు చలనచిత్ర పరిశ్రమకు 1973 సంవత్సరంలో 2 కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని ఆలిండియా మోషన్‌పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. యల్. శ్రీనివాసన్ యిం. యస్. ఆ విలేకరికి చెప్పారు.

గత సంవత్సరం విడుదల అయిన 66 చిత్రాలలో అధిక భాగం చిత్రాలకు నష్టం వచ్చిందని మొత్తం మీద 6 1/2 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం కూడా యిదే పరిస్థితి వుందని, మొదటి నాలుగు మాసాల్లో నష్టం కోటి రూపాయలుంటుందని చెప్పారు.

నిర్మాణ ఖర్చులు పెరగటం, థియేటర్ల అద్దెలు అధికం కావడం, యితర భాషా చిత్రాల పోటీ యివన్నీ నష్టాలకు కారణం అని చెప్పారు.

చలనచిత్ర పరిశ్రమను రక్షించవలసిన విధానాలు సూచించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతినిధి కమిటీని నియమించాలన్నారు.

రేడియో

శనివారం మే 25
శక 1896 జ్యేష్ఠ 4

హైదరాబాద్ - ఎ

405.6 మీ. 7140 కి.సై.

6-10 భక్తిరంజని; 7.30 సంగీత సుధ; 7.45 [illegible]: పుట్టినిల్లు - మెట్టినిల్లు, [illegible] (సినిమా - పెళ్ళిళ్ళు). బుద్ధి సుంకరం(?): 8.20 ఎమ్. వెంకటరావు: వీణ: 8.30 [illegible]: [illegible], బంగారు పంజరం, కోడెనాగు, చదువుకున్న అమ్మాయిలు: 1.30 ఎమ్. వెంకటరావు: వీణ: 2.30 బాలానందం; 8.00 మెచ్చుకోదగిన పాటలు: 9.15 నాటిక (విజయవాడనుండి రిలే): 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం: శ్రీ. కే [illegible] వెంకటస్వామి నాయుడుగారి వయొలిన్ రికార్డులు (ఢిల్లీనుండి రిలే): 11.04 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, అన్నమాచార్య కీర్తనలు; 7.30 భక్తి ఫిల్మ్ సంగీతం: శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం, భక్తనాయిక మొల్ల, వీరాంజనేయ; 11.45 మండా వెంకట మాణిక్యం: వీణ; 1.20 చిత్రతరంగిణి: లక్ష్మి నివాసం, దేవకన్య, అనూయ(?) 4.10 మండా వెంకట మాణిక్యం: వీణ; 6.20 లలిత సంగీతం: జి. భావనారాయణ; 8.00 యువవాణి: డా. [illegible] నాటిక, సమర్పణ: వి. సూర్యనారాయణ, బృందం; 9.15 ధర్మయ్య దావతేను(?) నాటిక, రచన: పులిదిండి(?) సాంబశివరావు; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం: శ్రీ కే ద్వారం వెంకటస్వామి నాయుడుగారి వయొలిన్ రికార్డులు; 11.04 ప్రసార సమాప్తి.

మే 31 ఉదయం ఆటతో విడుదల!

బి. నాగిరెడ్డి సమర్పించు
విజయా & సురేష్ కంబైన్స్

ప్రేమనగర్
(హిందీ) ఈస్ట్‌మన్‌కలర్

విజయా రిలీజ్

50 వ రోజు

ఆబాలగోపాలాన్ని ఆనందపరవశులను చేస్తూ-ఆడపడుచుల ఆదరణ నందుకుంటూ-అనుదినమూ అందరి మనసులలోనూ మనుషుల్లో దేవుడు గా చెరగని ముద్రవేసుకుంటూ ఈదిగువ కేంద్రములలో దిగ్విజయ యాత్ర సాగిస్తున్న

విజయా టాకీస్	....	విజయవాడ
విజయ టాకీస్	....	గుంటూరు
రంగమహల్	....	నెల్లూరు
జోతి థియేటర్	....	వైజాగ్
వీరభద్ర పిక్చర్ ప్యాలెస్	....	రాజమండ్రి
క్రౌన్ టాకీస్	....	కాకినాడ
వీనస్ పిక్చర్ ప్యాలెస్	....	తెనాలి
విశ్వశాంతి థియేటర్	....	ఏలూరు
వెంకటేశ్వర టాకీస్	....	మచిలీపట్నం
శ్రీ లక్ష్మి టాకీస్	....	భీమవరం
లక్ష్మి సరస్వతి టాకీస్	....	విజయనగరం
సీతారామటాకీస్	....	శ్రీకాకుళం
సుదర్శనటాకీస్	....	హైదరాబాద్
కాకతీయ పిక్చర్‌ప్యాలెస్	....	వరంగల్
శాంతి థియేటర్ (డీలక్స్)	....	అనంతపూర్
నవరంగ్ టాకీస్	....	కర్నూల్
శ్రీ బాలాజీ పిక్చర్‌ప్యాలెస్	....	కడప
ప్రతాప్ పిక్చర్ ప్యాలెస్	....	నంద్యాల
శ్రీ బాలాజీ పిక్చర్‌ప్యాలెస్	....	ప్రొద్దుటూరు
వెంకటేశ్వరటాకీస్	....	తిరుపతి

నటరత్న, పద్మశ్రీ
నందమూరి తారకరామారావు
సమర్పించిన
శ్రీ భాస్కర చిత్ర వారి
మనుషుల్లో దేవుడు



నిర్మాత: ఎ. పుండరీకాక్షయ్య
దర్శకత్వం: బి. వి. ప్రసాద్

ఆంధ్ర, నైజాం: | సీడెడ్: | చిత్తూరుజిల్లా: | మైసూరు:
అన్నపూర్ణాపిక్చర్స్-శ్రీ బలరాంపిక్చర్స్-విజయనిర్మలపిక్చర్స్-నవయుగపిక్చర్స్ సర్క్యూట్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004 R. No. 1138/54